# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శనివారం 30-9-2023 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No.L1/HQ/SD/258/2021-2023 సంపుటి :30 సంచిక: 48 పేజీలు:6 వెల: రూ.1/-


## నీరా కేఫ్‌లను గీత కార్మికులకే కేటాయించాలి

### –తెలంగాణ గౌడ సంఘం మహిళా అధ్యక్షురాలు గడ్డమీది అనురాధ గౌడ్ డిమాండ్

హైదరాబాద్ సెప్టెంబర్ 29 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );నెక్లెస్ రోడ్డులో తెలంగాణ ప్రభుత్వం 16 కోట్లతో నిర్మించి, ప్రారంభించిన నాలుగు నెలలకే కేఫ్ నష్టాలు వస్తున్నాయన్న సాకుతో 15నెలలేక్ ప్రైవేట్ సంస్థలకు అప్పగించే ప్రయత్నం ప్రారంభమైందని తెలంగాణ గౌడ సంఘం మహిళా అధ్యక్షురాలు గడ్డమీది అనురాధ గౌడ్ పేర్కొన్నారు.ప్రభుత్వం నిర్వహించలేని పక్షం లో వాటిని గీత సొసైటీలు, గీత కార్మికులకు సబ్సిడీతో నీరా కేఫ్ కేటాయించాలని ఆమె డిమాండ్ చేసారు.అంతే కాకుండా నీరా కేఫ్ లను బడా పారిశ్రామికవేత్తలకు కాకుండా గీత కార్మికులకు ఇవ్వాలన్నారు. రిజిస్టర్ అయిన సొసైటీలకు 6 లక్షలు పెట్టుబడి పెట్టిన వారికి కేటాయిస్తామని ప్రకటన ఇచ్చారని పేద గీత కార్మికులు 6 లక్షలు పెట్టి కేఫ్ లను నడపలేరని అన్నారు. ప్రభుత్వం లాభాపేక్ష లేకుండా గీత కార్మికులకు, సొసైటీలకు ఇచ్చి న్యాయం చేయాలని కోరారు. లేని పక్షం లో పక్షంలో 33 జిల్లాల వ్యాప్తంగా నిరసనలు, ధర్నాలు చేపట్టనున్నట్లు అనురాధ గౌడ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నిరుపేద గీత కార్మికులు, గౌడ కులస్తులను నీరా కేఫ్ లు కేటాయించి న్యాయం చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## 10 మీటర్ల ఎయిర్ పిస్తోల్ ఈవెంట్‌లో షూటర్ పాలక్ స్వర్ణ పతకం



హాంగ్జూ సెప్టెంబర్ 29 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: ఆసియా క్రీడల్లోభారత షూటర్లు దుమ్మురేపుతున్నారు. షార్ప్ షూటింగ్ స్కిల్స్‌ను ప్రదర్శిస్తూ.. తమ ఖాతాల్లోకి మెడల్స్ వేసేసుకుంటున్నారు. టీమ్ ఈవెంట్లతో పాటు వ్యక్తిగత ఈవెంట్లలోనూ భారత షూటర్లు రాణిస్తున్నారు. శుక్రవారం జరిగిన మహిళల వ్యక్తిగత ఈవెంట్‌లో భారత షూటర్లు పాలక్ఇషా సింగ్.. ఇద్దరూ టాప్ ప్లేస్ కొట్టేశారు. 10 మీటర్ల ఎయిర్ పిస్తోల్ ఈవెంట్‌లో షూటర్ పాలక్ స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకున్నది. 17 ఏళ్ల ఆ షూటర్ .. అందరి అంచనాల్ని తలకిందులు చేస్తూ సూపర్ స్కిల్స్‌ను ప్రదర్శించింది. పాలక్‌పై ప్రశంసల వర్షం కురుస్తోంది. వ్యక్తిగత ఈవెంట్‌లో పాలక్ ముందు నుంచే దూసుకెళ్లింది. 13 షాట్స్ తర్వాత ఆమె 131.4 స్కోర్‌తో లీడింగ్‌లో ఉంది. 23 షాట్స్ తర్వాత పాలక్.. 232.6 స్కోరుతో, ఇషా సింగ్ 229.2 స్కోరుతో రెండో స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్‌ను కైవసం చేసుకున్నది.

## 2024లోగా జమిలి ఎన్నికలు సాధ్యం కాదు : లా కమిషన్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 29:2024లో జమిలి ఎన్నికలు జరగబోవని లా కమిషన్ వర్గాలు శుక్రవారం పేర్కొన్నాయి. 2024 లోక్‌సభ ఎన్నికల లోపు ఒకే దేశం ఒకే ఎన్నికల వ్యవస్థ సాధ్యం కాదని లా కమిషన్ వర్గాలు భావిస్తున్నాయి. జమిలి ఎన్నికలపై లా కమిషన్ నివేదిక 2024 లోక్‌సభ ఎన్నికల లోగా ప్రచురించే అవకాశం ఉందని లా కమిషన్ చైర్మన్ జస్టిస్ రుతురాజ్ అవస్థి ఇటీవల వెల్లడించారు. ఏకకాల ఎన్నికలపై కసరత్తు ఇంకా జరుగుతున్నందున నివేదిక పనులు ఇంకా కొనసాగుతున్నాయని చెప్పుకొచ్చారు.

దేశంలో జమిలి ఎన్నికలకు అవసరమైన రాజ్యాంగ సవరణలను ఈ నివేదిక ప్రభుత్వానికి సూచిస్తుందని చెబుతున్నారు. గత ఏడాది డిసెంబర్‌లో 22వ లా కమిషన్ జమిలి ఎన్నికల ప్రతిపాదనపై జాతీయ రాజకీయ పార్టీలు, ఈసీ, అధికారులు, విద్యావేత్తలు, నిపుణుల అభిప్రాయాలు కోరేందుకు ఆరు ప్రశ్నలను రూపొందించింది.

ఇక జమిలిపై కసరత్తు అనంతరం 2024 లోక్‌సభ ఎన్నికల్లోగా లా కమిషన్ తన నివేదికను సిద్ధం చేసి కేంద్ర న్యాయమంత్రిత్వ శాఖకు సమర్పిస్తుందని భావిస్తున్నారు. లోక్‌సభతో పాటు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను ఒకేసారి నిర్వహించడం ద్వారా ప్రజా ధనాన్ని ఆదా చేయడంతో పాటు నిర్వహణ వ్యవస్థ, భద్రతా దళాలపై భారాన్ని తగ్గించవచ్చుని, ప్రభుత్వ పథకాలు, విధానాలను మెరుగ్గా అమలు చేయవచ్చని 2018లో 21వ లా కమిషన్ కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖకు అందచేసిన ముసాయిదా నివేదికలో పేర్కొంది.

### నేటి కందం – నేటికి అందం


నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం


కం॥ [illegible]



–రాధశ్రీ

సెల్:9494481210

( సెప్టెంబర్ 30 ప్రపంచ అనువాద దినం..)


నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం


## కృష్ణా జలాలను ఒడిసిపట్టి పాలమూరు బీడు భూములకు మళ్లించాం: మంత్రి కేటీఆర్




వనపర్తి, సెప్టెంబర్ 29: ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో రైతులకు మంచి రోజులు వచ్చాయని మంత్రి కేటీఆర్ అన్నారు. రైతులకు పెట్టుబడి ఇచ్చే ఏకైక నాయకుడు సీఎం కేసీఆర్ అని చెప్పారు. రైతుబీమా, రైతుబంధుతో వ్యవసాయదారులకు భరోసా కల్పించారని తెలిపారు. వనపర్తి జిల్లా కొత్తకోట మండలం సంకిరెడ్డిపల్లి వద్ద నిర్మించనున్న ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీకి మంత్రి నిరంజన్ రెడ్డితో కలిసి మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ.. వరిధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ అగ్రగామిగా ఉందన్నారు. రాష్ట్రంలో పండిన ధాన్యం కొనమంటే కేంద్రం కొర్రీలు పెడుతున్నదని విమర్శించారు. వ్యవసాయం లాభసాటిగా ఉండాలంటే ప్రత్యామ్నాయ పంటలు వేయాలని సూచించారు.

వేల టన్నుల నూనెను దేశంలోకి దిగుమతి చేసుకునే పరిస్థితి ప్రస్తుతం నెలకొన్నదని చెప్పారు. 20 లక్షల ఎకరాలకు ఆయిల్‌పామ్ సాగు తీసుకెళ్లాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నదని వెల్లడించారు. తద్వారా రాష్ట్రం నుంచి దేశవ్యాప్తంగా నూనెలను ఎగుమతి చేయనున్నామని తెలిపారు. ఆయిల్‌పామ్ సాగుకు పెద్దఎత్తున సబ్సిడీ అందిస్తున్నామన్నారు. ఆయిల్‌పామ్ ద్వారా నెలకు ఎకరానికి రూ.12 వేల చొప్పున ఆదాయం సమకూరుతుందని చెప్పారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. శాస్త్రవేత్తలు, అధికారుల సలహాలతో పంటల సాగులో మెళకువలు తెలుసుకోవాలని సూచించారు. ఊరూరికి ధాన్యం కొనుగోలు సెంటర్లు ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేస్తున్నామని తెలిపారు.

పాలమూరు రైతన్నలు అద్భుతాలు సృష్టిస్తున్నారని మంత్రి కేటీఆర్ అన్నారు. పాలమూరు జిల్లాలో నాడు మైగ్రేషన్.. ఇవాళ ఇరిగేషన్ అని చెప్పారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుతో జిల్లా ముఖచిత్రం మారనుందని చెప్పారు. కృష్ణా జలాలు ఒడిసిపట్టి పాలమూరు బీడు భూములకు మళ్లించామన్నారు. మళ్లీ గెలిచేది బీఆర్ఎసేనని, కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని స్పష్టం చేశారు.

### పంటల మార్పిడికి శ్రీకారం చుట్టిన సీఎం కేసీఆర్: మంత్రి నిరంజన్ రెడ్డి

సీఎం కేసీఆర్ వ్యవసాయాన్ని బలోపేతం చేశారని మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో పంటల మార్పిడికి శ్రీకారం చుట్టారని తెలిపారు. దేశంలో 22 వేల మిలియన్ టన్నుల నూనె అవసరమన్నారు. అందులో 15 వేల మిలియన్ టన్నుల నూనెను దిగుమతి చేసుకుంటున్నామని వెల్లడించారు. ఆయిల్ పామ్ సాగుతో రైతులకు ఎంతో మేలు జరుగుతున్నదని పేర్కొన్నారు. లక్షా 25 వేల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగవుతున్నదని చెప్పారు. ఒక్క వనపర్తి జిల్లాలో 5 వేల ఎకరాల్లో పంట సాగవుతున్నదని వెల్లడించారు.

## అక్టోబర్ 1వ తేదీ నాడు తెలంగాణ ను సందర్శించనున్న ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 29:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 2023 అక్టోబరు 1 వ తేదీ నాడు తెలంగాణ ను సందర్శించనున్నారు. మధ్యాహ్నం పూట దాదాపు గా 2 గంటల 15 నిమిషాల కు, ప్రధాన మంత్రి మహబూబ్ నగర్ జిల్లా కు చేరుకొంటారు. అక్కడ ఆయన రహదారులు, రైలు మార్గాలు, పెట్రోలియమ్, సహజ వాయువు మరియు ఉన్నత విద్య ల వంటి ముఖ్య రంగాల లో 13,500 కోట్ల రూపాయల కు పైగా విలువ కలిగిన అనేక అభివృద్ధి ప్రాజెక్టుల కు శంకుస్థాపన చేయడం తో పాటుగా వాటిని దేశ ప్రజల కు అంకితం కూడా చేస్తారు. కార్యక్రమం లో ప్రధాన మంత్రి వీడియో కాన్ఫరెన్సింగ్ మాధ్యం ద్వారా ఒక రైలు సర్వీసు కు కూడా ప్రారంభ సూచక ఆకుపచ్చటి జెండా ను చూపి ఆ రైలు ప్రయాణాన్ని మొదలుపెట్టడాన్ని తిలకిస్తారు.

దేశం అంతటా, ఆధునికమైన రహదారుల సంబంధి మౌలిక సదుపాయాల ను అభివృద్ధి పరచాలన్న ప్రధాన మంత్రి దార్శనికత కు ఉత్తేజాన్ని అందించే చర్యలో భాగం గా, అనేక రోడ్డు ప్రాజెక్టుల కు ఈ కార్యక్రమం లో శంకుస్థాపన చేయడంతో పాటు వాటి ని దేశ ప్రజల కు అంకితం ఇవ్వడం జరుగుతుంది. నాగ్‌పుర్ – విజయవాడ ఇకానామిక్ కారిడార్ లో భాగం గా ఉన్న ముఖ్యమైన రోడ్డు ప్రాజెక్టుల కు ప్రధాన మంత్రి శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్రాజెక్టుల లో 108 కిలో మీటర్ ల పొడవైనటువంటి వరంగల్ నుండి జాతీయ రాజమార్గం (ఎన్ హెచ్)-163జి లో ఖమ్మం సెక్శన్ వరకు నాలుగు దోవల ఏక్సెస్ తో కూడిన కంట్రోల్డ్ గ్రీన్ ఫీల్డ్ హైవే తో పాటు 90 కి.మీ. పొడవైన నాలుగు దోవల ఏక్సెస్ తో కూడిన ఖమ్మం నుండి విజయవాడ సెక్శన్ లోని కంట్రోల్డ్ గ్రీన్ ఫీల్డ్ హై వే కూడా ఉంది. ఈ రోడ్డు ప్రాజెక్టుల ను సుమారు 6,400 కోట్ల రూపాయల మొత్తం వ్యయం తో అభివృద్ధి పరచడం జరుగుతుంది. ఈ ప్రాజెక్టుల తో వరంగల్ మరియు ఖమ్మం ల మధ్య ప్రయాణ దూరం సుమారు 14 కి.మీ. లు, అలాగే ఖమ్మం నుండి విజయవాడ ల మధ్య ప్రయాణ దూరం రమారమి 27 కి.మీ. లు తగ్గిపోతుంది.

'ఎన్ హెచ్-365బిబి కి చెందిన 59 కిమీ పొడవైన సూర్యాపేట నుండి ఖమ్మం సెక్శన్ తాలూకు నాలుగు దోవల తో కూడినటువంటి ఒక రోడ్డు ప్రాజెక్టు ను కూడా దేశ ప్రజల కు ప్రధాన మంత్రి అంకితం చేయనున్నారు. దాదాపు గా 2,460 కోట్ల రూపాయల ఖర్చు తో నిర్మాణం పూర్తి అయినటువంటి ఈ ప్రాజెక్టు హైదరాబాద్ – విశాఖపట్నం కారిడార్ లో ఒక భాగం గా ఉంది. దీనిని భారత్ మాల పరియోజన లో భాగం గా అభివృద్ధి పరచడమైంది. ఇది ఖమ్మం జిల్లా కు మరియు ఆంధ్ర ప్రదేశ్ లో కోస్తా తీరప్రాంతాల కు మెరుగైన కనెక్టివిటీ ని అందించనుంది.

ఈ కార్యక్రమం లో, ప్రధాన మంత్రి '37 కిమీ ల జక్లేరు-కృష్ణా న్యూ రైల్ వే లైన్' ను కూడా దేశ ప్రజల కు అంకితం చేయనున్నారు. 500 కోట్ల రూపాయల కు పైచిలుకు వ్యయం తో నిర్మాణం జరిగినటువంటి ఈ క్రొత్త రైలు మార్గం వెనుకబడిన జిల్లా నారాయణపేట లోని ప్రాంతాల ను మొట్టమొదటి సారిగా రైలు మార్గాల చిత్రపటం లోకి తీసుకు రానుంది. ప్రధాన మంత్రి వీడియో కాన్ఫరెన్సింగ్ మాధ్యం ద్వారా కృష్ణ స్టేశన్ నుండి హైదరాబాద్ (కాచిగూడ) – రాయ్ చూర్ – హైదరాబాద్ (కాచిగూడ) రైలు యొక్క తొలి సర్వీసు కు ప్రారంభ సూచక ఆకుపచ్చటి జెండా ను చూపి ఆ రైలు ను బయలుదేరేటట్లు చూడనున్నారు. ఈ రైలు సర్వీసు తెలంగాణ లో హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్ నగర్, నారాయణ పేట జిల్లాల ను కర్నాటక లోని రాయ్‌చూర్ జిల్లా తో కలుపుతుంది. ఈ రైలు సర్వీసు వెనుకబడిన జిల్లాలైనటువంటి మహబూబ్ నగర్ మరియు నారాయణపేట లలోని అనేక ప్రాంతాల కు మొట్టమొదటి సారిగా రైల్ కనెక్టివిటీ ని అందించనుంది. ఈ రైలుమార్గ సంధానం ద్వారా ఆ ప్రాంతం లో విద్యార్థుల కు, నిత్యం ప్రయాణించే వ్యక్తుల కు, శ్రమికుల కు మరియు అక్కడి చేనేత పరిశ్రమ కు ప్రయోజనం కలుగుతుంది.

లో లాజిస్టిక్స్ సంబంధి సామర్థ్యాన్ని మెరుగు పరచాలన్న ప్రధాన మంత్రి యొక్క దార్శనికత కు అనుగుణం గానే ముఖ్యమైన చమురు మరియు గ్యాస్ పైప్ లైన్ ప్రాజెక్టుల కు శంకుస్థాపన తో పాటు ఆ ప్రాజెక్టుల కు దేశ ప్రజల కు అంకితమివ్వడం కూడా ఇదే కార్యక్రమం లో భాగం గా జరగనుంది. 'హసన్ – చర్లపల్లి ఎల్ పిజి పైప్ లైన్ ప్రాజెక్టు'ను దేశ ప్రజల కు ప్రధాన మంత్రి అకింతం చేయనున్నారు. సుమారు 2,170 కోట్ల రూపాయల వ్యయం తో నిర్మాణం జరిగినటువంటి ఈ ప్రాజెక్టు కర్నాటక లోని హాసన్ నుండి హైదరాబాద్ శివార్ల లో గల చర్లపల్లి వరకు ఎల్ పిజి ని సురక్షితమైనటువంటి, తక్కువ ఖర్చు తో కూడినటువంటి మరియు పర్యావరణ మిత్రపూర్వకమైనటువంటి పద్ధతి లో రవాణా, ఇంకా పంపిణీ చేయనుంది. కృష్ణ పట్నం నుండి హైదరాబాద్ లోని మల్కాపూర్ వరకు భారత్ పెట్రోలియమ్ కార్పొరేశన్ లిమిటెడ్ (బిపిసిఎల్) కు చెందిన బహుళ ఉత్పాదక పెట్రోలియమ్ పైప్ లైన్ నిర్మాణాని కి కూడా ప్రధాన మంత్రి శంకుస్థాపన చేయనున్నారు. 425 కిమీ మేర పొడవుతో ఉండేటటువంటి ఈ పైప్ లైను ను 1940 కోట్ల రూపాయల ఖర్చు తో నిర్మించడం జరుగుతుంది. ఈ పైప్ లైన్ ఆ ప్రాంతం లో పెట్రోలియమ్ ఉత్పాదనల ను సురక్షితం గా, వేగవంతం గా, తక్కువ ఖర్చు తో, సమర్థం గా మరియు పర్యావరణ మిత్రపూర్వకమైనటువంటి పద్ధతి లో అందజేయనుంది.

హైదరాబాద్ విశ్వవిద్యాలయానికి చెందిన అయిదు క్రొత్త భవనాల'ను కూడా ప్రధాన మంత్రి ప్రారంభించనున్నారు. వాటి లో స్కూల్ ఆఫ్ ఇకానామిక్స్; స్కూల్ ఆఫ్ మేథమేటిక్స్ ఎండ్ స్టాటిస్టిక్స్; స్కూల్ ఆఫ్ మేనేజ్ మెంట్ స్టడీస్; లెక్చర్ హాల్ కాంప్లెక్స్ ? ఎఎఎ , ఇంకా సరోజిని నాయుడు స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ ఒ కమ్యూనికేశన్ (ఏనెక్స్) లు ఉన్నాయి. హైదరాబాద్ యూనివర్సిటీ యొక్క మౌలిక సదుపాయాల ఉన్నతీకరణ అనేది విద్యార్థుల కు మరియు ఫేకల్టీ కి మెరుగైన సదుపాయాల ను అందించే దిశ లో ఒక అడుగు కానుంది.

## కాంగ్రెస్, బీజేపీ దిమ్మ తిరిగేలా బీఆర్ఎస్ మేనిఫెస్టో : మంత్రి హరీశ్‌రావు



యాదాద్రి భువనగిరి, సెప్టెంబర్ 29: కాంగ్రెస్, బీజేపీ దిమ్మ తిరిగేలా బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో ఉంటుందని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని అన్ని వర్గాలు సంతోషపడే విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ త్వరలోనే శుభవార్త చెబుతారని తెలిపారు.

నకిరేకల్ నియోజకవర్గంలో పర్యటించిన మంత్రి హరీశ్‌రావు రామన్నపేటలో ఎస్‌టీవో కార్యాలయం ప్రారంభించారు. రూ. 5.5 కోట్లతో నిర్మించే 50 పడకల ఆసుపత్రికి, రూ.2.5 కోట్లతో నిర్మించే చెన్నకేశవ స్వామి దేవాలయం పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాల్లో మంత్రి జగదీష్ రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తదితరులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఇంటింటికి మంచినీళ్లు అందించి, ఆడబిడ్డల కష్టాలు తీర్చింది ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రమేనని తెలిపారు. గతంలో ఎమ్మెల్యేలు గ్రామాలకు వచ్చే కంటే ముందు.. నీళ్ల ట్యాంకర్లు వచ్చేవన్నారు. దేశంలో అత్యధిక పెన్షన్లు ఇస్తున్నది కేవలం తెలంగాణ ప్రభుత్వమే అని స్పష్టం చేశారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగుల ఆత్మగౌరవం పెంచింది కేసీఆర్ మాత్రమే అని పేర్కొన్నారు.

కాంగ్రెస్ వాళ్లు అడ్డగోలుగా మాట్లాడుతున్నారు. 50 ఏళ్ల నుండి ఎందుకు పెన్షన్లు ఇవ్వలేదని మంత్రి ప్రశ్నించారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ కర్ణాటక, ఛత్తీస్‌గఢ్‌లో ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. అక్కడ చేతకానిది.. ఇక్కడ ఎలా సాధ్యమవుతుంది అని అడిగారు. ఆడబిడ్డ ఉన్న తల్లికి కొండంత అండ కేసీఆర్ అని పేర్కొన్నారు.

కాంగ్రెస్ నాయకులు కరెంట్ గురించి మాట్లాడితే సూర్యుడి మీద ఉమ్మి వేసినట్లే అని మంత్రి చెప్పారు. మీ పాలనలో కరెంట్ కష్టాలు వర్ణనాతీతం. సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. కరెంట్ గురించి ఎంత మాట్లాడితే అంత మంచిది మాకు అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో కరెంట్ బాగుందా, మా పాలనలో కరెంటు బాగుందా అని ప్రజలనే తీర్పు కోరుదాం. దాని మీదే ఎన్నికలకు పోదాం అని చెప్పారు. ఓట్ల కోసం ఆపద మొక్కులు కాంగ్రెస్ పార్టీవి అని ధ్వజమెత్తారు. అందరూ కేసీఆర్ నాయకత్వాన్ని దీవించాలి. ఎమ్మెల్యే లింగయ్యకు కనీసం హైదరాబాద్‌లో ఇల్లు కూడా లేదు. కళ్ళు మూసినా కళ్ళు తెరిచిన నకిరేకల్ ప్రజల సేవ కోసం కృషి చేస్తారని మంత్రి హరీశ్‌రావు తెలిపారు.

## రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి.. 16,650 కోట్లు ఇన్వెస్ట్ చేయనున్న అడ్వెంట్ ఇంటర్నేషనల్.. మంత్రి కేటీఆర్ హర్షం



హైదరాబాద్, సెప్టెంబర్ 29:పరిశ్రమ ఏదైనా పెట్టుబడులకు డెస్టినేషన్‌గా తెలంగాణ మారుతున్నది. రాష్ట్రంలో భారీగా పెట్టుబడులు పెట్టడానికి జాతీయ అంతర్జాతీయ కంపెనీలు క్యూకడుతున్నాయి. తాజాగా గ్లోబల్ ప్రైవేట్ ఈక్విటీ సంస్థ అయిన అడ్వెంట్ ఇంటర్నేషనల్ రాష్ట్రంలో రూ.16,650 కోట్ల పెట్టుబడి పెట్టడానికి ముందుకువచ్చింది. ఈ మేరకు కంపెనీ ఎండీ పంకజ్ పట్వారీ సంస్థ ప్రతినిధులు హైదరాబాద్‌లో పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో సంస్థ విస్తరణ, పెట్టుబడి కార్యకలాపాలను కేటీఆర్‌కు వివరించారు.

ఈనేపథ్యంలో సంస్థ పెట్టుండిపై మంత్రి కేటీఆర్ సామాజిక మాధ్యమం ఎక్స్ (ట్విట్టర్) వేదికగా హర్షం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో గ్రీన్‌ఫీల్డ్ ఆర్ అండ్ డీ ల్యాబ్‌ను ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఇది ఫార్మా, లైఫ్ సైఫ్‌సైన్సెస్ రంగాల్లో హైదరాబాద్ వృద్ధికి సంకేమని చెప్పారు. అడ్వెంట్ ఇంటర్నేషనల్ సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్నివిధాలుగా సహకరిస్తామని వెల్లడించారు.

## త్వరలోనే మిషన్(శుక్ర గ్రహం) వీనస్ : ఇస్రో ఛైర్మన్ సోమనాథ్..



న్యూ ఢిల్లీ సెప్టెంబర్ 29 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); ఢిల్లీలోని ఇండియన్ నేషనల్ సైన్స్ అకాడమీలో జరిగిన కార్యక్రమానికి హాజరైన ఇస్రో ఛైర్మన్ సోమనాథ్.. ఆసక్తికర వివరాల్ని వెల్లడించారు. ఆదిత్యఎల్1 విజయవంతంగా దూసుకెళుతున్న వేళ.. ఇప్పుడు శుక్ర గ్రహం మీద ఫోకస్ చేసింది. 2029-31 మధ్యలో శుక్రుడి చేసినట్లుగా పేర్కొన్నారు. త్వరలోనే మిషన్ వీనస్ ను చేపట్టనున్న విషయాన్ని వెల్లడించారు. దీనికి సంబంధించి ఇప్పటికే రెండు పేలోడ్లు డెవలప్ చేసినట్లుగా ఆయనపేర్కొన్నారు. సౌర వ్యవస్థలో సూర్యుడి నుంచి రెండో గ్రహంగా.. అత్యంత ప్రకాశవంతమైన గ్రహంగా పేరుంది. దీనిని ఎర్త్ సిస్టర్ ప్లానెట్ అని కూడా వ్యవహరిస్తారు. శుక్రుడిపై పూర్తిగా మందపాటి కార్బన్ డైయాక్సైడ్ వాతావరణం ఉంటుంది. చుట్టూ సల్ఫ్యూరిక్ యాసిడ్ మేఘాలతో కప్పబడి ఉంటుంది. లేత పసుపు రంగులో ఉండే శుక్ర గ్రహం అత్యంత వేడి గ్రహంగా చెబుతారు. శుక్ర గ్రహం చాలా ఆసక్తికర గ్రహమని ఆయన పేర్కొన్నారు. దానిపై వాతావరణం చాలా మందంగా టుందన్న సోమనాథ్.. "శుక్రుడి మీద వాతావరణ పీడనం భూమి కంటే వంద రెట్లు ఎక్కువ, 10వేల ఏళ్ల తర్వాత భూమి లక్షణాలు మారిపోవచ్చు. భూమి కూడా ఏదో ఒక రోజు శుక్రుడిలా కావొచ్చు" అని పేర్కొన్నారు. మరోవైపు వీనస్ ను టార్గెట్ చేసిన అంతరిక్ష పరిశోధన కేంద్రాల్లో నాసా కూడా ఉ మీద పరిశోధనల దిశగా ప్రయోగం చేసే వీలుంది. ఇస్రో అంతకు ముందే తన ప్రయోగాన్ని చేపడుతుందన్న అంచనాలు ఉన్నాయి.

## కేరళలో భారీ వర్షం.. అలర్ట్ జారీ చేసిన ఐఎండీ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 29: కేరళ రాష్ట్రాన్ని భారీ వర్షం ముంచెత్తింది. కొచ్చి, తిరువనంతపురం, అలప్పుజ, కాసర్‌గోడ్ తదితర ప్రాంతాల్లో శుక్రవారం భారీ వర్షం కురిసింది. రోడ్లన్నీ జలమయమయ్యాయి. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు భారత వాతావరణ శాఖ (ఎఓఆ) అలర్ట్ జారీ చేసింది. తిరువనంతపురం , అలప్పుజ, కన్నూరు, కాసర్‌గోడ్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. మిగతా జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించింది.

అదేవిధంగా దేశంలోని పలు ప్రాంతాల్లో రానున్న రోజుల్లో తేలికపాటి నుంచి భారీ వర్షం కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఘాట్ ప్రాంతాల్లో 29వ తేదీన విస్తారంగా వర్షం కురుస్తుందని తెలిపింది. అదేవిధంగా కొంకణ్-గోవా, మధ్య మహారాష్ట్రలో సెప్టెంబర్ 29 నుంచి అక్టోబర్ 1 వరకు తేలికపాటి నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది.

## దీక్షిత్ రెడ్డి హత్య కేసులో మహబూబాబాద్ జిల్లా కోర్టు సంచలన తీర్పు

### – నిందితుడు మంద సాగర్‌కు మరణశిక్ష

మహబూబాబాద్ సెప్టెంబర్ 29 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: జిల్లాలో మూడేళ్ల క్రితం జరిగిన కుసుమ దీక్షిత్ రెడ్డి అనే బాలుడి హత్య కేసులో మహబూబాబాద్ జిల్లా కోర్టు సంచలన తీర్పునిచ్చింది. నిందితుడు మంద సాగర్‌కు మరణశిక్ష విధించింది. కోర్టు తీర్పుపై దీక్షిత్ రెడ్డి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. న్యాయ దేవత, పోలీసుల చిత్రపటాలకు వారు పాలాభిషేకం చేశారు.వివరాల్లోకి వెళ్తే..మహబూబాబాద్ జిల్లాలో 2020 అక్టోబర్‌లో జర్నలిస్ట్ కుసుమ వసంత, రంజిత్ రెడ్డి దంపతుల కుమారుడు దీక్షిత్ రెడ్డి హత్యకు గురయ్యాడు.స్థానికంగా పంచర్ షాప్ నిర్వహించే మంద సాగర్ అనే వ్యక్తి ఈ దారుణానికి పాల్పడినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. దాంతో నిందితుడిని అరెస్ట్ చేసి వరంగల్ సెంట్రల్ జైలుకు తరలించారు. ఈ కేసు విచారణ పూర్తి కావడంతో తాజాగా మహబూబాబాద్ జిల్లా కోర్టు నిందితుడికి మరణశిక్ష విధిస్తున్నట్లు సంచలన తీర్పునిచ్చింది. మూడేళ్ల క్రితం ఇంటి ముందు ఆడుకుంటున్న బాలుడిని కిడ్నాప్ చేసి తీసుకెళ్లిన మందసాగర్.. కేసముద్రం మండలం అన్నారం గ్రామ శివారులోని దానమయ్య గుట్టపై హత్యచేసి పెట్రోల్ పోసి నిప్పంటించాడు.ఆ తర్వాత అదే రోజు రాత్రి దీక్షిత్ రెడ్డి తండ్రి రంజిత్ రెడ్డికి ఇంటర్నెట్ ద్వారా ఫోన్ చేసి రూ.45 లక్షలు డిమాండ్ చేశాడు. రంజిత్ రెడ్డి ఫిర్యాదుతో కిడ్నాప్ కేసు నమోదు చేసిన పోలీసులు మూడు రోజుల తర్వాత దానమయ్య గుట్టపై దీక్షిత్ మృతదేహాన్ని కనిపెట్టారు. నిందితుడు మంద సాగర్‌గా గుర్తించి అరెస్ట్ చేశారు.

# అనువాద ప్రక్రియ భాషా సరిహద్దుల్ని పెకిలిస్తుంది..!

## (30 సెప్టెంబర్ "అంతర్జాతీయ అనువాద దినం" సందర్భంగా)

అనువాదం దేశ, భాషల సరిహద్దులను పెకిలిస్తుంది. అనువాదం ప్రపంచ దేశాల ప్రజలను కలుపుతుంది. సమాచార వితరణ వాహనం అవుతుంది. వివిధ వర్గాల ప్రజల సాంస్కృతిక వారసత్వ విజ్ఞాన సంపదల పంపిణీ మాధ్యమంగా పని చేస్తుంది. అనువాదం అవగాహనను పెంచుతుంది. అనువాదం అభివృద్ధికి ఇంధనంగా పని చేస్తుంది. పలు భాషలు నేర్చుకోవాలనే తపన పెంచి పోషించేది అనువాదమే. అనువాదం ప్రపంచ శాంతికి ఊతం ఇస్తుంది. రెండు భాషల ప్రజల మధ్య వారధిగా అనువాదకులు నిలుస్తున్నారు. తెలియని భాషను వినడం ఓ అయోమయ సందర్భం. బహు భాషావేత్తల అనువాద రచనలు విభిన్న సంస్కృతులను అర్థం చేసుకోవడానికి ఉపకరిస్తాయి. ప్రపంచ దేశాల చరిత్ర, రాజకీయాలు, ఫిలాసఫీ, విభిన్న ఇతర అంశాలను ఆవిష్కరించడానికి అనువాదం ఆసరా అవుతుంది. ఒక భాషలోని అంశాన్ని అర్థవంతంగా, యదాతథ భావంతో మరో భాషలో వర్ణించడమే అనువాద ప్రక్రియ అవుతుంది. భాషా అనువాదం ప్రపంచ జనాభాను ఏకం చేసే ఓ నిశ్శబ్ద భాషా ధ్వని.

### ప్రపంచ, దేశవ్యాప్త భాషలు:

ప్రపంచవ్యాప్తంగా 7,117లకు పైగా భాషలు ఉన్నాయి. వీటిలో సగానికి పైగా ప్రజలు 23భాషలను మాత్రమే మాట్లాడుతున్నారు. పప్వా గ్వినా దేశంలోని 8 మిలియన్ల ప్రజలు 800లకు పైగా భాషలు, ఇండోనేషియాలో 700లకు పైగా భాషలు మాట్లాడడం చూస్తున్నాం. ప్రపంచంలో అత్యధికంగా 130 కోట్ల మంది చైనీస్ భాషను, 90 కోట్లు మాండరిన్ భాషను మాట్లాడుతున్నారు. భారతదేశంలో 1,599 భాషల్లో పది వేలకు పైగా ప్రజలు మాట్లాడే భాషలు 121 ఉండగా అందులో 22 అధికార భాషలు ఉన్నాయి. భారతంలో దాదాపు 57 శాతం హిందీ, 8.85 శాతం బెంగాలీ, 8.18 శాతం మరాఠీ, 6.7 శాతం తెలుగు, 5.7 శాతం తమిళ్ ప్రథమ భాషను మాట్లాడే ప్రజలు ఉన్నారు. సాహిత్యంలో కవిత్వం, నవలలు, కథలు, ఇతర రచనలను ఒక భాష నుంచి మరొక భాషలోకి అనువాదం చేయడం, తద్వారా వివిధ భాషల సంస్కృతులను, విజ్ఞాన నిధులను తెలుసుకోవడం సర్వసాధారణం అవుతున్నది.

### అనువాద అనేక ప్రయోజనాలు:

ఒక భాషలోని అంశాన్ని అర్థవంతంగా, యదాతథ భావంతో మరో భాషలో వర్ణించడమే అనువాద ప్రక్రియ అవుతుంది. భాషా అనువాదం ప్రపంచ జనాభాను ఏకం చేస్తున్నది. 'వివిధ భాషలు/ యాసలు మాట్లాడే ప్రపంచ మానవాళిని ఏకం చేయడానికి, వివిధ వర్గాల, భాషల, ప్రాంతాల, ఖండాల, దేశాల ప్రజల మధ్య అవగాహన పెంచడానికి, ఒక భాషలో అందుబాటులో ఉన్న విజ్ఞానాన్ని ఇతర భాషల ప్రజలకు చేర్చడానికి, ప్రపంచ శాంతి పరిరక్షణకు అనాదిగా అనువాద ప్రక్రియలు ఉపయోగపడుతున్నాయి. వివిధ భాషల్లో నిగూఢంగా దాగిన విజ్ఞానాన్ని లోక జనులకు తమ తమ భాషల్లోకి అనువదించి అందించుటలో అనువాదక సాహితీవేత్తలు ప్రధాన భూమిక నిర్వహిస్తున్నారు. ప్రపంచ మానవాళి మధ్య స్నేహాన్ని పెంచడానికి, సమన్వయాన్ని చిగురింపజేయడానికి, భావ వ్యక్తీకరణకు, శాంతి భద్రతలను నెలకొల్పడానికి, సమగ్రాభివృద్ధికి అనువాదకులు దోహదపడుతున్నారు. భాషా సరిహద్దులను ఛేధించుకొని మేధో వికాసం, సాంస్కృతిక వైవిధ్యం, సమన్వయ సహకారం, విజ్ఞాన సమాజ స్థాపన, రాజకీయ అభిప్రాయ సేకరణ, సాంస్కృతిక వారసత్వ సంపదను కాపాడుకోవడం లాంటి ప్రధాన లక్ష్యాలను అధిగమించడానికి భాషా అనువాదం ఉపకరిస్తున్నది. ఐరాస అధికార భాషలైన అరాబిక్, చైనీస్, ఫ్రెంచ్, ఇంగ్లీష్, రష్యన్, స్పానిష్ భాషలకు చెందిన అనువాదకులకు ప్రతి ఏట 30 సెప్టెంబర్‌న ఐరాస తగు సత్కారాలను చేయుట ఆనవాయిగా మారింది. బహు భాషావేత్తల అనువాద రచనలు విభిన్న సంస్కృతులను అర్థం చేసుకోవడానికి ఉపకరిస్తాయి. ప్రపంచ దేశాల చరిత్ర, రాజకీయాలు, ఫిలాసఫీ, విభిన్న ఇతర అంశాలను ఆవిష్కరించడానికి అనువాదం ఆసరా అవుతుంది.

### అంతర్జాతీయ అనువాద దినం-2023 నినాదం:

అంతర్జాతీయ అనువాదకుల సమాఖ్య' వేదికగా 1953 నుంచి 'అనువాద దినోత్సవాలు' నిర్వహిస్తున్నారు. ఇటలీకి చెందిన సెయింట్ ఫీస్ట్ అనే రచయిత గ్రీక్ భాష నుంచి లాటిన్ భాషలోకి తొలిసారి బైబిల్ గ్రంథాన్ని అనువాదం చేయడంతో ఆయన అమరత్వ దినం సందర్భంగా 30 సెప్టెంబర్‌న "అంతర్జాతీయ అనువాద దినం(ఇంటర్నేషన్ ట్రాన్స్‌లేషన్ డే)"ను పాటించాలనే ఐరాస తీర్మానంతో 2017 నుంచి ప్రతి ఏట నిర్వహించబడుతోంది. అంతర్జాతీయ అనువాదకుల సమాఖ్య నిర్ణయం ప్రకారం 'అంతర్జాతీయ అనువాద దినం - 2023' నినాదంగా "అనేక మానవీయ కోణాలను అనువాదం ఆవిష్కరిస్తుంది (ట్రాన్స్‌లేషన్ అన్‌వీల్స్, ది మెనీ ఫేసెస్ ఆఫ్ హుమానిటీ)" అనే అంశాన్ని తీసుకొని ప్రచారం చేస్తున్నారు. ఈ దినోత్సవ వేదికగా భాషా అడ్డంకులను అధిగమించడం, ఉత్తమ సమాచార వితరణ, వృత్తిపరమైన అవగాహన పెంచడం లాంటివి అనువాద విజ్ఞానం వల్ల ఒనగూరితాయి.

### అనువాద రంగంలో ఉద్యోగ అవకాశాలు:

బహుభాషా వేత్తలకు ట్రాన్స్‌లేటర్స్, పర్యాటక ప్రాంతాల్లో గైడ్స్, ఇంటర్‌ప్రిటర్స్, ట్రాన్స్‌లేషన్ ఎడిటర్స్, ట్రాన్స్‌లేషన్ ప్రాజెక్ట్‌మేనేజర్స్, ఫ్రీలాన్స్ ట్రాన్స్‌లేటర్స్, డిప్లొమాటిక్ ట్రాన్స్‌లేటర్స్, లీగల్/మెడికల్/వెబ్‌సైట్/లిటరరీ/టెక్నికల్ ట్రాన్స్‌లేటర్స్ లాంటి అనేక ఉద్యోగ అవకాశాలు అర్హులకు అందుబాటులో ఉన్నాయి.

అనువాద ప్రక్రియను చిన్న చూపు చూడడం, అనువాదకులకు తగు ప్రాధాన్యాన్ని ఇవ్వకపోవడం మన అజ్ఞానం అవుతుంది. కనీసం రెండు భాషల్లో లోతైన భాషా పరిజ్ఞానం ఉన్నప్పుడే ఉత్తమ అనువాద రచనలు వస్తాయి. వివిధ దేశాల ప్రభుత్వాలు అనువాద రచనలకు, అనువాదకులకు ఆకర్షణీయ వేతనాలను మాత్రమే కాకుండా ఉత్తమ పురస్కారాలను కూడా అందజేస్తాయి. మనం కూడా మన మాతృభాషతో పాటు జాతీయ భాష హిందీ, అంతరాష్ట్ర భాష ఆంగ్లంలో పరిజ్ఞానాన్ని పొంది కనీసం త్రిభాషావేత్తలుగా పేరు తెచ్చుకుంటూ, ఆ భాషల్లో విడుదలవుతున్న ఉత్తమ రచనలను చదువుతూ విషయపరిజ్ఞానాన్ని పెంచి పోషించుకుందాం.



- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

# జనసేన, తెలుగుదేశం సమన్వయ కమిటీ ఛైర్మన్‌గా నాదెండ్ల మనోహర్



అమరావతి సెప్టెంబర్ 29 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: జనసేన, తెలుగు దేశం సమన్వయ కమిటీ ఛైర్మన్‌గా నాదెండ్ల మనోహర్‌ను పవన్ కళ్యాణ్ నియమించారు. మంగళగిరి జనసేన కార్యాలయంలో నాదెండ్ల మనోహం అధ్యక్షతన గురువారం నాడు సమావేశం జరిగింది. ఈ భేటీ కొద్దిసేపటి క్రితమే ముగిసింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు, నగర అధ్యక్షులు హాజరయ్యారు. పవన్ కళ్యాణ్జనసేన – టీడీపీ పొత్తు అంశంపై స్పష్టమైన ప్రకటన చేసిన క్రమంలో క్షేత్ర స్థాయిలో చేపట్టాల్సిన కార్యాచరణ, వారాహి విజయ యాత్రపై చర్చించారు. వచ్చే ఎన్నికలకు జనసేన – టీడీపీ కార్యకర్తలు కలిసి పని చేసేలా ఈ సమావేశంలో నాదెండ్ల మనోహర్ జనసేన నాయకులకు దిశానిర్దేశం చేశారు.

# విశాఖ శారదా పీఠాధిపతుల చాతుర్మాస్య దీక్ష విరమణ

అమరావతి, సెప్టెంబర్ 29: విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వాములు చేపట్టిన చాతుర్మాస్య దీక్ష శుక్రవారం ముగిసింది. రిషికేష్ వేదికగా జూలై 3వ తేదీన దీక్షకు శ్రీకారం చుట్టారు. అక్కడ తెలవారుజామున గంగాతీరంలో వపన సంస్కారం అనంతరం స్నానమాచరించారు. గంగమ్మ తల్లికి పూజలు చేసిన తర్వాత విశాఖ శ్రీ శారదాపీఠం రిషికేష్ ఆశ్రమంలో దీక్షను విరమించారు.

ఈ సందర్భంగా భగవద్గీతను కొద్దిసేపు పారాయణం చేసారు. అనంతరం వీరభద్ర మందిరాన్ని సందర్శించి విశేష అభిషేకం నిర్వహించారు. చాతుర్మాస్య దీక్ష ముగియడంతో పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతీ స్వామి శనివారం సాయంత్రానికి విశాఖ చేరుకుంటారు. విశాఖ శారదా పీఠాధిపతులు తమ చాతుర్మాస్య దీక్షను ఏటా రిషికేష్ వేదికగా చేపట్టడం ఆనవాయితీగా పాటిస్తున్నారు. దీక్షా సమయంలో లోక కళ్యాణార్థం విశేష పూజలు, వైదిక కార్యక్రమాలు చేపడుతున్నారు.

# స్వచ్ఛతా హీ సేవా ప్రచారంలో భాగంగా అక్టోబర్ 1న ఏక్ తారీఖ్ ఏక్ ఘంటా ఏక్ సాథ్‌ను ఆయుష్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 29:ఆయుష్ మంత్రిత్వ శాఖ 1 అక్టోబర్ 2023న స్వచ్ఛతా హీ సేవా ప్రచారంలో భాగంగా "ఏక్ తారీఖ్ ఏక్ ఘంటా ఏక్ సాథ్"లో చురుకుగా పాల్గొంటుంది.

"ఏక్ తారీఖ్, ఏక్ ఘంటా, ఏక్ సాథ్" కార్యకలాపాల కోసం ఆయుష్ మంత్రిత్వ శాఖ తన జాతీయ సంస్థలు, రీసెర్చ్ కౌన్సిల్‌లు సబార్డినేట్ సంస్థల ద్వారా 220 కంటే ఎక్కువ ఈవెంట్‌లను గమనించవలసి ఉంది. నేషనల్ కమిషన్ ఆఫ్ ఇండియన్ సిస్టమ్ ఆఫ్ మెడిసిన్ నేషనల్ కమిషన్ ఫర్ హోమియోపతి వారి 750 కంటే ఎక్కువ కళాశాలల నెట్‌వర్క్ ద్వారా కూడా ఈ ప్రచారంలో పాల్గొంటాయి. జాతీయ ఆయుష్ మిషన్ (నామ్) ద్వారా పనిచేస్తున్న అన్ని ఆయుష్ హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్లలో శ్రమదాన్ కార్యకలాపాలను గమనించాలని మంత్రిత్వ శాఖ వివిధ రాష్ట్రాలు/యుటిలను అభ్యర్థించింది. మరోవైపు, భారతదేశం అంతటా ఆయుష్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని 100 కంటే ఎక్కువ సంస్థలు సంస్థలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటాయి. మంత్రిత్వ శాఖ ఈ ప్రయత్నాన్ని చాలా సీరియస్‌గా తీసుకుంది సెక్రటరీ, ఆయుష్ వైద్య రాజేష్ కోటేచా, 25 సెప్టెంబర్ 2023న ఆయుష్ భవన్‌లో జరిగిన సమావేశంలో ఇప్పటివరకు సాధించిన పురోగతిని సమీక్షించారు. అధికారులు సంస్థల అధిపతులను ఉద్దేశించి చేసిన ప్రసంగంలో, " భాగస్వామ్య పద్ధతిలో గ్రౌండ్ యాక్టివిటీస్ ఆధారిత ప్రచారం ఉండేలా చూడాలి." అని అన్నారు. భారతదేశం అంతటా 1 అక్టోబర్ 2023న జరగనున్న మొత్తం ప్రచారం కార్యకలాపాల తయారీని పర్యవేక్షించేందుకు మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి స్థాయి నోడల్ అధికారిని నియమించింది. ఎస్హెచ్ఎస్ 2023 థీమ్ "చెత్త రహిత భారతదేశం". ఆయుష్ మంత్రిత్వ శాఖ 15 సెప్టెంబర్ నుండి 2 అక్టోబర్ 23 వరకు పెండింగ్‌లో ఉన్న విషయాల 3.0 స్వచ్ఛతా హి సేవా ప్రచారం కోసం ప్రత్యేక ప్రచారాన్ని చురుకుగా పరిశీలిస్తోంది. ఈ ఈవెంట్‌ను ప్లాన్ చేయడమే కాకుండా, ఆయుష్ మంత్రిత్వ శాఖ జాతీయ ఆయుష్ మిషన్ కింద ఆయుష్ హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్ల ద్వారా భారతదేశం అంతటా వారానికోసారి ఆయుష్ హెల్త్ మేళాను నిర్వహించడం ద్వారా ఆయుష్మాన్ భవ ప్రచారంలో చురుకుగా పాల్గొంటోంది. ఈ ప్రచారం కింద ఇప్పటి వరకు 580 కంటే ఎక్కువ ఆరోగ్య మేళాలు నిర్వహించబడ్డాయి, దీని ద్వారా 28,000 మందికి పైగా ప్రయోజనం పొందారు. ఈ ప్రచారం ఇప్పటికీ కొనసాగుతోంది దాదాపు 8000 ఫంక్షనల్ ఆయుష్ హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్‌లలో ఇటువంటి ఆరోగ్య మేళాలు ఏర్పాటు చేయబడ్డాయి.

# విడాకులు ఇవ్వకుండా భాగస్వామి అడ్డుకోవడం క్రూరత్వమే: కేరళ హైకోర్టు

కొచ్చి సెప్టెంబర్ 29 (ఎక్స్ ప్రెస్ న్యూస్) : దంపతుల మధ్య వైవాహిక బంధం పూర్తిగా ధ్వంసమైనా.. విడాకులు ఇవ్వకుండా భాగస్వామి అడ్డుకోవడం క్రూరత్వమే అవుతుందని కేరళ హైకోర్టు తెలిపింది. జస్టిస్ ఏ మహమ్మద్ ముస్తాక్, జస్టిస్ సోఫీ థామస్‌లతో కూడిన ధర్మాసనం ఈ తీర్పును ఇచ్చింది. భార్యాభర్తలు ఇద్దరూ తరుచూ గొడవపడడం, ఒకరికి ఒకరు మర్యాద ఇచ్చుకోకపోవడం, వెలివేసుకోవడం లాంటి ఘటనల వల్ల ఆ జంట కలిసి ఉండలేదని, అలాంటప్పుడు ఆ దంపతులు విడాకులు తీసుకోవాలని, ఒకవేళ ఒకరు దరఖాస్తు చేసుకున్నా, భాగస్వామి ఆ విడాకుల్ని అడ్డుకోవడం క్రూరమైన చర్యే అవుతుందని హైకోర్టు తెలిపింది .త్రిసూరుకు చెందిన స్థానికుడు వేసిన కేసులో కోర్టు ఈ తీర్పు ఇచ్చింది. 2002లో పెళ్లి చేసుకున్న వ్యక్తి.. తనకు భార్య నుంచి విడాకులు ఇప్పించాలని గతంలో కోర్టును ఆశ్రయించారు. తన భార్య కేవలం డబ్బును మాత్రమే కోరుకుంటోందని, ఆమెకు మరో అఫైర్ ఉందని, ఇంటి నిర్మాణం కోసం విదేశాల నుంచి పంపిన డబ్బును ఆమె వృధా చేసినట్లు ఆ వ్యక్తి తన ఫిర్యాదులో ఆరోపించాడు. 2011లో పిటీషనర్ కోర్టును ఆశ్రయించాడు. ఇప్పుడు అతను 60 ఏళ్లు దాటాడు. ఈ కేసులో ఇద్దరూ కోర్టు చుట్టు తిరగడం దశాబ్దం దాటినట్లు ధర్మాసనం తెలిపింది. ఇద్దరూ ఒకే ఇంట్లో ఉంటున్నా.. వారి మధ్య సరైన జీవనయానం లేదని కోర్టు చెప్పింది. ఈ కేసులో పిటీషనర్‌కు విడాకులు మంజూరీ చేస్తూ తీర్పును ఇచ్చింది. భార్యకు పది లక్షలతో పాటు 10 సెంట్ల స్థలాన్ని ఇవ్వాలని కోర్టు ఆదేశించింది.

# నిషేధిత తెలంగాణ మద్యం ఆంధ్రలో స్వాధీనం



అమరావతి, సెప్టెంబర్ 29: ఏలూరు జిల్లా పెదపాడు మండలం అప్పన్న వీడు గ్రామంలో నిషేధిత తెలంగాణ రాష్ట్రానికి చెందిన అక్రమ మద్యాన్ని ఒక ఇంట్లో ఉందన్న విషయాన్ని తెలుసుకున్న పెదపాడు పోలీసులు శుక్రవారం మెరుపు దాడి చేసి స్వాధీనం చేసుకున్నారు.

అప్పనవీడు గ్రామానికి చెందిన దేవన బోయిన సురేష్ కు చెందిన నివాస గృహంలో తెలంగాణ రాష్ట్రం నుంచి గుట్టుచప్పుడు కాకుండా అమ్మేందుకు నిల్వ ఉంచిన అక్రమ మద్యాన్ని పెదపాడు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

59 మాన్షన్ హౌస్ మద్యం బాటిళ్లతో పాటు నిందితుడైన దేవన బోయిన సురేష్ ని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు పెదపాడు పోలీసులు. స్వాధీనం చేసుకున్న మద్యం విలువ ఎంత ఉంటుంది ఇందులో ఇంకా ఎవరి పాత్రైనా ఉందా అనే విషయాలు తెలియాల్సి ఉంది.

# మన సమష్టి కృషితో దేశ విస్తృత జనాభా జీవితాల్లో పరివర్తన తేగలం- ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 29:ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఇవాళ 'యూట్యూబ్ ఫ్యాన్‌ఫెస్ట్ ఇండియా-2023' కార్యక్రమంలో 'యూట్యూబర్ల'నుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా యూట్యూబ్‌తో తన అనుబంధానికి 15 ఏళ్లు పూర్తయ్యాయని, ఈ మాధ్యమం ద్వారా ప్రపంచవ్యాప్త ప్రభావం సృష్టించడంలో తన అనుభవాన్ని పంచుకున్నారు.

యూట్యూబ్‌లో తన 15 ఏళ్ల ప్రయాణాన్ని పూర్తి చేసుకోవడంపై సంతోషం వ్యక్తం చేస్తూ ఈ నేపథ్యంలో ఇవాళ వేడుకలలో పాల్గొంటున్న యూట్యూబర్ల సమాజంలో? తానూ ఒకడిగా ఉన్నానని చెప్పారు. "గడచిన 15 సంవత్సరాలుగా నేను కూడా నా యూట్యూబ్ ఛానెల్ ద్వారా దేశంతో, ప్రపంచంతో సంధానంలో ఉన్నాను" అని ప్రధానమంత్రి గుర్తుచేశారు. అలాగే "నా ఛానెల్‌కు చందాదారులు కూడా గణనీయ సంఖ్యలో ఉన్నారు" అని పేర్కొన్నారు.

యూట్యూబర్లదీ ఒక ముఖ్యమైన సమాజమని, ఇందులో 5,000 మంది సృష్టికర్తలు, భారీ సంఖ్యలో ఔత్సాహికులు ఉండటాన్ని ఆయన గుర్తుచేశారు. ఈ సమాజంలో "గేమింగ్, టెక్నాలజీ, ఫుడ్ బ్లాగింగ్, ట్రావెల్ బ్లాగర్లుసహా లైఫ్‌స్టైల్ ఇన్‌ఫ్లుయెన్సర్లు" వంటి విభిన్న సారాంశ సృష్టికర్తలున్నారని ప్రధాని వివరించారు. దేశ ప్రజానీకంపై వీరి ప్రభావాన్ని వివరిస్తూ- తమ సారాంశ సృష్టిద్వారా సమాజాన్ని మరింత మంచివార్గంలో ప్రభావితం చేయడంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. "మన సమష్టి కృషితో దేశ విస్తృత జనాభా జీవితాల్లో పరివర్తన తేగలం" అని ప్రధాని వ్యాఖ్యానించారు. ఏ అంశం మీదనైనా కోట్లాది జనానికి సులువుగా అవగాహన కల్పించగలమని, ముఖ్యమైన విషయాలను అర్థం చేసుకునేలా వారిలో చైతన్యం పెంచగలమని సూచించారు. తద్వారా ప్రపంచంలోని అనేక విషయాలపై వారి పరిజ్ఞానాన్ని పెంచవచ్చునని ఆయన పేర్కొన్నారు. ఆ విధంగా "మనం వారిని చేయిపట్టి నడిపించవచ్చు" అన్నారు.

ప్రధానమంత్రి తన వ్యక్తిగత యూట్యూబ్ ఛానెల్ గురించి చెబుతూ- ఇందులో వేలాది వీడియోలు ఉన్నాయని పేర్కొన్నారు. పరీక్షల ఒత్తిడి, సామర్థ్య అంచనాల నిర్వహణ, ఉత్పాదకత వంటి అంశాలపై దేశంలోని లక్షలాది విద్యార్థులనుద్దేశించి తాను చేసిన ప్రసంగాలు ఈ వీడియోలలో ఉన్నాయని తెలిపారు. ఇవన్నీ తనకెంతో సంతృప్తినిచ్చాయని ఆయన చెప్పారు.

సామాజిక ఉద్యమాలతో ముడిపడిన అంశాలపై మాట్లాడుతూ- వాటి విజయం ప్రజాశక్తి మీదనే ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. స్వచ్ఛభారత్ కార్యక్రమమే ఇందుకు నిదర్శనమని ప్రధానమంత్రి ఉదాహరించారు. గత తొమ్మిదేళ్లలో ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేయడం ద్వారానే ఇదొక భారీ ఉద్యమంగా మారిందన్నారు. "బాలబాలికలు దీనికి భావోద్వేగ శక్తినివ్వగా, ప్రముఖులు దీనికో ఉన్నత స్థాయిని తెచ్చిపెట్టారు. దేశం నలుమూలల ప్రజలు దీన్నో విప్లవంగా మార్చారు. ఇక మీలాంటి యూట్యూబర్లు పరిశుభ్రతను మరింత విస్తృతం చేశారు" అని వ్యాఖ్యానించారు. ఈ వేగం తగ్గరాదని, పరిశుభ్రతకు భారత్ మారుపేరుగా పరివర్తన చెందేదాకా ఉద్యమాన్ని ఆపవద్దని ప్రధాని సూచించారు. "మీలో ప్రతి ఒక్కరికీ పరిశుభ్రత ఓ ప్రాధాన్యాంశం కావాలి. ఇది నా మొదటి అభ్యర్థన" అని నొక్కిచెప్పారు.

రెండో అభ్యర్థనగా- డిజిటల్ చెల్లింపులను ప్రధాని ప్రస్తావించారు. ఏకీకృత చెల్లింపుల వ్యవస్థ (యూపీఐ) విజయం నేపథ్యంలో ప్రపంచ లావాదేవీలలో భారత్ వాటా 46 శాతంగా ఉందని ప్రధాని వెల్లడించారు. ఈ విజయాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేలా దీనిపై ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. ఈ దిశగా డిజిటల్ చెల్లింపులు చేయడం ఎలాగో స్థానిక భాషలలో వీడియోల ద్వారా ప్రజలకు నేర్పేందుకు కృషి చేయాలని యూట్యూబర్ల సమాజాన్ని కోరారు.

మూడో అభ్యర్థనగా- 'స్థానికత కోసం స్వగళం' నినాదాన్ని ప్రధానమంత్రి ప్రస్తావించారు. మన దేశంలో ఎన్నో ఉత్పత్తులు స్థానికంగానే తయారవుతున్నాయని, వీటి తయారీదారుల నైపుణ్యం అద్భుతమని పేర్కొన్నారు. యూట్యూబ్ వీడియోల ద్వారా ఈ చేతి వృత్తుల నిపుణులను, హస్తకళాకారులను ప్రోత్సహించాలని, తద్వారా స్థానికాన్ని ప్రపంచవ్యాప్తంగా చేడయంలో? సహకరించాలని కోరారు. మన మట్టి సుగంధం, స్వేదం చిందించే దేశ శ్రామికుల కష్టంతో తయారైన ఉత్పత్తులనే కొనుగోలు చేయాలని భావోద్వేగంతో విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు "ఖాదీ, హస్తకళలు, చేనేత లేదా మరేదైనా సరే... దేశాన్ని మేల్కొలిపే ఉద్యమానికి శ్రీకారం చుట్టండి" అని పిలుపునిచ్చారు.

ప్రతి సందేశం చివరన ఒక నిర్దిష్ట ప్రశ్న సంధించి, తదనుగుణంగా ఏదైనా కార్యాచరణ చేపట్టేలా సూచనలు అందించాలని కూడా ప్రధాని కోరారు. "మీరు చెప్పినట్లు చేసే వ్యక్తులు తమ అనుభవాన్ని మీతో పంచుకుంటారు. ఆ విధంగా మీకూ ప్రాచుర్యం పెరుగుతుంది. అప్పుడు ప్రజలు మీరు చెప్పేది వినడమేగాక చేయడానికీ సిద్ధంగా ఉంటారు" అని ఆయన ఉద్బోధించారు. యూట్యూబర్ల సమాజాన్ని ఉద్దేశించి ప్రసంగించే అవకాశం లభించడంపై ప్రధానమంత్రి హర్షం ప్రకటించారు. కాగా, ప్రతి యూట్యూబర్ తమ వీడియోల చివర చెప్పే తరహాలో- "నా నుంచి తాజా సమాచారం కోసం నా ఛానెల్ చందాదారులు కండి.. అలాగే గంట గుర్తును నొక్కండి" అంటూ తన ప్రసంగం ముగించారు.

# వృద్ధులకు సహాయవస్తువులు మరియు సహాయక పరికరాల పంపిణీ కోసం దేశవ్యాప్తంగా వివిధ ప్రదేశాలలో 'సామాజిక అధికార శివిర్లు'

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 29:వికలాంగులు మరియు దేశంలోని వృద్ధలకు సాధికారత కల్పించే ప్రయత్నంలో భారత ప్రభుత్వం సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ దేశవ్యాప్తంగా 72 ప్రదేశాలలో ఏకకాలంలో 'సామాజిక అధికార శివిరు'లను నిర్వహించింది.

ప్రతి శిబిరం ప్రదేశంలో గౌరవ ప్రధాన మంత్రి 'మన్ కీ బాత్' ఎపిసోడ్‌ని ప్రసారం చేయడంతో ఈవెంట్ ప్రారంభమైంది. ఇది చాలా కాలంగా దేశానికి ప్రేరణగా ఉంది, భారతదేశంలోని వివిధ ప్రాంతాల భిన్న స్వరాలు మరియు దృక్కోణాలను ఒకచోట చేర్చింది. ఆ తర్వాత, కేంద్ర సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రి డాక్టర్ వీరేంద్ర కుమార్ మధ్యప్రదేశ్‌లోని తికమ్‌ఘర్‌లో ప్రధాన ఈవెంట్‌ను ప్రారంభించారు. ఇది 20 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలలోని ఈవెంట్ ప్రదేశాలతో ఆన్‌లైన్‌లో కనెక్ట్ అయ్యే ఫంక్షన్‌కు కేంద్ర బిందువు.

ఈ సందర్భంగా కేంద్ర మంత్రి డాక్టర్ వీరేంద్ర కుమార్ మాట్లాడుతూ గౌరవ ప్రధాన మంత్రి "సబ్కా సాథ్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్ మరియు సబ్కా ప్రయాస్" మంత్రాన్ని పాటిస్తూ మంత్రిత్వ శాఖ సామాజిక, సాంస్కృతిక, విద్యారంగం ద్వారా వృద్ధలకు ఆర్థిక సాధికారత, వారి సమగ్ర అభివృద్ధిని నిర్ధారించడానికి వారికి సమగ్రమైన మరియు అందుబాటులో ఉండే వాతావరణాన్ని సృష్టించడం వంటి పలు కేంద్రీకృత పథకాలను అమలు చేస్తోందన్నారు.

ఈ కొత్త చొరవ దివ్యాంగులకు, వృద్ధలకు నాణ్యమైన పరికరాలు, సహాయక పరికరాలను తయారు చేసేందుకు కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడంపై మంత్రిత్వ శాఖ పెద్దపీట వేసిందని, ప్రొస్థెసిస్ తయారీకి త్రీడీ స్కానింగ్ టెక్నాలజీపై దృష్టి సారిస్తోందని, దీని వల్ల ప్రయోజనం పొందిన మొదటి జిల్లాగా తికమ్‌గఢ్ ఉందని కేంద్ర మంత్రి తెలిపారు.

ఈ శిబిరాలు భారత ప్రభుత్వ రాష్ట్రీయ వయోశ్రీ యోజన పథకం కింద ముందుగా గుర్తించబడిన 12814 మంది వృద్ధలకు వివిధ రకాల సహాయ మరియు సహాయక పరికరాలను పంపిణీ చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాయి.

దేశవ్యాప్తంగా సమ్మిళిత సమాజం కోసం దృక్పథాన్ని నిర్మించడం, వృద్ధలకు సాధికారత మరియు గౌరవప్రదమైన జీవనాన్ని నిర్ధారించడం ఈ శిబిరాలను నిర్వహించడం యొక్క లక్ష్యం. ఉత్పాదక, సురక్షితమైన మరియు గౌరవప్రదమైన జీవితాలను గడపడానికి వారిని అనుమతించడమే దీని లక్ష్యం. పంపిణీ శిబిరాలను సామాజిక న్యాయం మరియు సాధికారత శాఖ, సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం ఆర్టిఫిషియల్ లింబ్స్ మాన్యుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఏ ఎల్ ఐ ఎం సీ ఓ) సమన్వయంతో నిర్వహిస్తుంది.

వివిధ ప్రాంతాల్లో ఏకకాలంలో నిర్వహించే పంపిణీ శిబిరాల సిరీస్‌లో భాగంగా త్రిపురలోని ధలైలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర సామాజిక న్యాయం మరియు సాధికారత శాఖ సహాయ మంత్రి కుమారి ప్రతిమా భౌమిక్ లో పాల్గొన్నారు. ఈ పంపిణీ శిబిరాలన్నీ తికమ్‌గర్‌లోని ప్రధాన కార్యక్రమ వేదికకు ఆన్‌లైన్‌లో అనుసంధానించబడ్డాయి.

ఫుట్ కేర్ యూనిట్లు, స్పైనల్ సపోర్ట్, కమోడ్‌తో కూడిన వీల్‌చైర్లు, కళ్ళజోడు, కట్టుడు పళ్ళు, సిలికాన్ కుషన్లు, ఎల్ ఎస్ బెల్ట్‌లు, త్రిపాదలు, మోకాలి కలుపులు మరియు వాకర్లు వంటి వివిధ రకాల సహాయక పరికరాలు పంపిణీ చేయబడ్డాయి. ఈ సహాయక పరికరాలు లబ్ధిదారుల స్వావలంబన కోసం మరియు వారిని సమాజ ప్రధాన స్రవంతిలో కలిసిపోయేలా శక్తివంతం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాయి.

# చంద్రబాబుని జైలులో కలసిన భువనేశ్వరి, బ్రహ్మణీ, నారాయణ

అమరావతి, సెప్టెంబర్ 29: స్కిల్ డెవలప్ మెంట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ లో ఉన్నారు. గత 21 రోజులుగా ఆయన జైల్లోనే గడుపుతున్నారు. మరోవైపు చంద్రబాబును ఆయన భార్య భువనేశ్వరి, కోడలు బ్రాహ్మణి, మాజీమంత్రి నారాయణలు నేడు ములాఖత్ ద్వారా ఆయనను కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితి, జైల్లో అందుతున్న వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. చంద్రబాబు జైలుకు వెళ్లినప్పటి నుంచి భువనేశ్వరీ, బ్రహ్మణిలు రాజమండ్రిలోనే ఉంటున్నారు. ఆయన కోసం జైలుకు అల్పాహారం, భోజనం పంపిస్తున్నారు. మరోవైపు తమను కలిసేందుకు వస్తున్న టీడీపీ నేతలు, కార్యకర్తలతో సమావేశమవుతున్నారు. చంద్రబాబుకు సంఘీభావంగా టీడీపీ శ్రేణులు కొనసాగిస్తున్న రిలే నిరాహారదీక్షలకు వెళ్లి వారితో మమేకమవుతున్నారు.

ఇది ఇలా ఉంటే , చంద్రబాబుని కలిసిన అనంతరం నారాయణ మీడియాతో మాట్లాడుతూ, తెదేపా అధినేత చంద్రబాబు అరెస్ట కుట్రపూరితమని.. ఈ విషయం అందరికీ తెలుసని అన్నారు. "కచ్చితంగా మాకు న్యాయస్థానంలో న్యాయం జరుగుతుంది. 2001లో కొనుగోలు చేసిన రూ. 7కోట్లు విలువైన నా సొంత భూమి కూడా రింగ్‌రోడ్‌లో పోయింది. నా భూమే పోగొట్టుకున్నా.. నేను అవినీతి చేస్తానా? త్వరలోనే జనసేనతో కలిసి ఉమ్మడి కార్యాచరణ ప్రకటిస్తాం'' అని నారాయణ తెలిపారు.

# ట్రావెల్ ఫర్ లైఫ్ కార్యక్రమం , మిషన్ లైఫ్లో అంతర్భాగం... ఇది సుస్థిర భూగ్రహ పరిరక్షణకు వీలు కల్పిస్తుంది: శ్రీ అజయ్ భట్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 29:2023 ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా , భారత ప్రభుత్వానికి చెందిన కేంద్ర పర్యటాక మంత్రి త్వ శాఖ , మిషన్ లైఫ్ కార్యక్రమం కింద, ట్రావెల్ ఫర్ లైఫ్ కార్యక్రమాన్ని అంతర్జాతీయంగా ప్రారంభించింది.

ఇది, పర్యాటకరంగాన్ని లక్ష్యంగా చేసుకున్న కార్యక్రమం. దీనిని పర్యాటక మంత్రిత్వశాఖ, అడవులు, వాతావరణ మార్పులమంత్రిత్వశాఖ( ఎం.ఒ.ఇ.ఎఫ్.సి.సి), ఐక్యరాజ్య సమితి ప్రపంచ పర్యాటక సంస్థ ( యు.ఎన్.డబ్ల్యు.టి.ఒ), ఐక్యరాజ్య సమితి పర్యావరణ కార్యక్రమం ( యు.ఎన్.ఇ.పి) ల భాగస్వామ్యంతో న్యూఢిల్లీలోని భారత్ మండపం లో ఏర్పాటు చేసింది.

కేంద్ర పర్యాటక, రక్షణ శాఖ సహాయ మంత్రి శ్రీ అజయ్ భట్, పర్యాటక శాఖ కార్యదర్శి శ్రీమతి వి. విద్యావతి,

కేంద్ర పర్యావరణం, అడవులు, వాతావరణ మార్పుల శాఖ కార్యదర్శి శ్రీమతి లీనా నందన్, కేంద్ర పర్యాటక శాఖ అదనపు కార్యదర్శి శ్రీ రాకేశ్ వర్మ, ఇతర సీనియర్ అధికారులు ఈ కార్యక్రమంల పాల్గొన్నారు.

కేంద్ర పర్యాటకశాఖ కార్యదర్శి శ్రీమతి వి. విద్యావతి మాట్లాడుతూ, ట్రావెల్ ఫర్ లైఫ్ గురించి , దానికి సంబంధించిన వివిధ అంశాల గురించి వివరిందాచు. ట్రావెల్ ఫర్ లైఫ్ కార్యక్రమం , పర్యావరణ పరిరక్షణ, జీవవైవిధ్యం,

స్థానిక ఆర్థిక వ్యవస్థ మెరుగుదల, స్థానిక ప్రజల సామాజిక,సాంస్కృతిక సమ్మిళితత్వాన్ని కాపాడడానికి వీలుగా పర్యటకులు సులభతర చర్యలు చేపట్ట డాన్ని ఇది ప్రోత్సహిస్తుందని చెప్పారు.

ఇది పర్యాటక వాల్యూ చెయిన్లో గల భాగస్వాములు నిధులను జాగ్రత్తగా వాడేందుకు అనువైన పరిస్థితులను ఏర్పరుస్తుందన్నారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ క్షమతి లీనా నందన్, మిషన్ లైఫ్ కార్యక్రమం సుస్థిర జీవన విధానాన్ని కలిగి ఉంటుందన్నారు. అంటే ఇది వనరులను అర్థవంతంగా వినియోగించుకోవడాన్ని సూచిస్తుందన్నారు.

వాతావరణ మార్పులకు సంబంధించిన సవాళ్లను ప్రభుత్వాలు, సంస్థలు, వ్యక్తులు సానుకూల, పర్యావరణ పరిరక్షణ సంబంధిత చర్యల ద్వారా ఎదుర్కోవలసి ఉంటుందని చెప్పారు.

కేంద్ర పర్యాటక మంత్రిత్వశాఖకు చెందిన అదనపు కార్యదర్శి శ్రీ రాకేష్ కుమార్ వర్మ మాట్లాడుతూ, జి20 నాయకుల న్యూఢిల్లీ డిక్లరేషన్ ,పర్యాటక ,సాంస్కృతిక అంశాల ప్రాధాన్యతను తెలియజెప్పిందని,

ఇది సుస్థిర సామాజిక , ఆర్థిక అభివృద్ధికి, ఆర్థిక సుసంపన్నతకు దోహదపడుతుందని చెప్పారు.

ఈ ఈవెంట్, ట్రావెల్ ఫర్ లైఫ్ కార్యక్రమాన్ని రెండు విధాలుగా ప్రారంభించింది. అందులో పర్యాటక ప్రాంతాల పరిశుభ్రత కోసం లైఫ్ ఒకటి. ఇది జాతీయ టిఎఫ్ ఎల్ ప్రచార కార్యక్రమం. ఇందులో భాగంగా పర్యాటక

ప్రాంతాలలో , చారిత్రక ప్రదేశాలలో పరిశుభ్రతా ప్రచారం చేపడతారు. దీనిని స్వచ్ఛతా ప్రచారం, ట్రావెల్ ఫరర్ లైఫ్ ఫర్ రూరల్ టూరిజం కింద దీనినిచేపడతారు.. ఇది గ్రామీన ప్రాంతాలపై మరింత దృష్టి పెడుతుంది.

గ్రామీణ ప్రాంతాలలో పర్యాటక ప్రాధాన్యత గల ప్రాంతాలకు ప్రాచుర్యం తేవడానికి కృషి చేస్తుంది. ఆ రకంగా గ్రామీణ కమ్యూనిటీలకు సాధికారత కల్పిస్తుంది.

ట్రావెల్ ఫర్ లైఫ్ ప్రోగ్రాం కార్యాచరణ,సుస్థిర ఆర్థిక అభివృద్ధిని ప్రోత్సహిస్తుంది. తద్వారా ఇది సుస్థిరాభివృద్ధి లక్ష్యాలైన,సరైన పని, ఆర్థికాభివృద్ధి,సుస్థిర నగరాలు, కమ్యూనిటీలు, బాధ్యతాయుత వినియోగం, ఉత్పత్తి, నీటి అడుగుభాగాన గల జీవసంరక్షణ వంటి అంశాలపై దృష్టి కేంద్రీకరిస్తుంది. ట్రావెల్ ఫర్ లైఫ్ చేపడుతున్న విస్తృత చర్యలను గమనిస్తే ఇవి ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా దాదాపు అన్ని సుస్థిరాభి వృద్ధి లక్ష్యాల సాధనకు ఉపకరిస్తాయి.

జాతీయ స్థాయిలో నిర్వహించే , ట్రావెల్ ఫర్ లైఫ్ పోటీని ' టూరిజం ఫర్ టుమారో' గా నామకరణం చేశారు. ఇందులో ఉత్తమ కేస్ స్టడీస్, ఉత్తమ విధానాల పై ఈ పోటీ ఉ ఒటుంది. ఇది గోవా రోడ్ మ్యాప్ ప్రాధాన్యతలకు అనుగుణంగా ఉ ఒటుంది.

ట్రావెల్ ఫర్ లైఫ్ అంతర్జాతీయ కార్యక్రమాన్ని న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ప్రారంభించడం జరిఇంది. ఈ కార్యమానికి వర్చువల్ విధానంలో అంతర్జాతీయ సంస్థలనుంచి ప్రతినిధులు, జి 20 సభ్య దేశాల ప్రతినిధులు, పరిశ్రమ వర్గాలు,రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఈ ఈవెంట్లోనే , రేపటి కోసం పర్యాటకం పోటీ, ఆహారపదార్థాల ద్వారా తయారు చేసే వివిధ ఉపకరణాల డిజైన్ పోటీలు, యువ టూరిజం క్లబ్బు, దేశవ్యాప్తంగా 108 పర్యాటక ప్రదేశాలలో స్వచ్ఛతా ప్రచారం,

వంటి వాటిని కూడా ఆవిష్కరించింది. రేపటి కోసం పర్యాటకం పోటీ ఐదు ప్రధాన అంశాలపై దృష్టి కేంద్రీకరిస్తుంది. అవి పర్యాటకరంగం విషయంలో జి20 గోవా రోడ్ మ్యాప్,డిజిటలైజేషన్, నైపుణ్యాలు, టూరిజం ఎం.ఎస్.ఎం.ఇలు,

గమ్యస్థాన నిర్వహణ వంటి వాటికి ప్రాధాన్యతనిస్తాయి. పర్యాటక మంత్రిత్వశాఖ, దేశంలో సుస్థిరాభివృద్ధి లక్ష్యాల ఆధారిత ఉత్తమ పర్యాటక అభివృద్ధి లక్ష్యాలను గుర్తిస్తుంది. అందుకు వీలుగా ఈ పోటీలను నిర్వహించడం జరుగుతుంది.

ఎన్.సి.హెచ్.ఎం.సి.టి (నేషనల్ కౌన్సిల్ ఫర్ హోటల్ మేనేజ్ మెంట్, కాటరింగ్ టెక్నాలజీ)కి అనుబంధంగా ఉన్న హోటల్ మేనేజ్ మెంట్ సంస్థలకు డిజైన్ చాలెంజ్ పోటీని నిర్వహిస్తారు. వీటి ద్వారా ఆహార పదార్థాలతో తయారుచేసే ఉపకరణాల తయారీకి వినూత్న పరిష్కారాలను ఆవిష్కరించేసేందుకు ఇది ఉపకకరిస్తుంది.

స్వచ్ఛతా ప్రచార కార్యక్రమాలకు అనుగుణంగా , కేంద్ర ప్రభుత్వ పర్యాటక మంత్రిత్వశాఖ పెద్ద ఎత్తున పరిశుభ్రతా కార్యక్రమాలు చేపడుతోంది. ఇందుకు 108 పర్యాటక ప్రదేశాలతోపాటు పర్యాటకంగా ప్రాధాన్యగత గల ప్రాంతాలలో పరిశుభ్రతా కార్యక్రమాలు చేపడతారు.

ఈ ప్రాంతాలలో చెత్త తొలగింపు, పరిశుభ్రతను కాపాడడం, ఒకసారి వాడి పారేసే ప్లాస్టిక్ నిషేధం, పర్యావరణ హిత కర ఉత్పత్తులకు ప్రోత్సాహం వంటి కార్యక్రమాలు చేపడతారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనేలా చేసేందుకు,పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు, యువ పర్యాటక క్లబ్ల సభ్యులను ఇందులో పాల్గొనేలా చూస్తారు.

ఈ సందర్భంగా ఉత్తమ గ్రామీణ పర్యాటక అవార్డులను ఇస్తారు. ఇవి పర్యాటకం ద్వారా సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధన, సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడడం వాటికి తగిన ప్రోత్సాహమిచ్చే చర్యలకు అవార్డులు ఇస్తారు.

అవార్డులు పొందిన 35 గ్రామీణ పర్యాటక కేంద్రాలలో 5 బంగారు, 10 రజత పతకాలు, 20 గ్రామాలు కాంస్య పతకాలు గెలుచుకున్నాయి.

# థేమ్స్ నదిపై టవర్ బ్రిడ్జ్లో సాంకేతిక సమస్య

**-పైకిలేచిన వంతెన కిందకురాలేదు..**

లండన్ సెప్టెంబర్ 29 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ):లండన్లోని థేమ్స్ నదిపై టవర్ బ్రిడ్జను నిర్మించిన విషయం తెలిసిందే. ఈ బ్రిడ్జ నదీ ప్రయాణానికీ, రోడ్డు రవాణాకూ వీలుగా నిర్మించారు. నదిలో పడవ ప్రయాణిస్తున్న సమయంలో ఈ బ్రిడ్జ్ పైకి లేస్తుంది. పడవ వెళ్లిపోగానే ఆ బ్రిడ్జి యథావిధిగా కిందకు దిగుతుంది. ఇది నిరంతరం జరిగే ప్రక్రియే. ఆ సమయంలో బ్రిడ్జ్కు ఇరువైపులా ఉన్న వాహనాలు నిలిచిపోతుంటాయి. అయితే, గురువారం నాడు ఆ బ్రిడ్జ్లో సాంకేతిక సమస్య తలెత్తింది. మధ్యాహ్నం సమయంలో ఓ పడవ నదిలో ప్రయాణిస్తున్న సమయంలో బ్రిడ్జ్ పైకి లేచింది. ఆ తర్వాత యథాస్థానానికి రాలేకపోయింది. దీంతో వంతెనపై నుంచి వెళ్లే వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ ఘటనతో లండన్ వీధుల్లో ట్రాఫిక్ సమస్య తలెత్తింది. ఈ టవర్ వంతెనను 1894లో నిర్మించారు. ఇది గ్రేటర్ లండన్ బారోగ్స్ ఆఫ్ టవర్ హామ్లెట్స్, లండన్లోని సౌత్వార్క్ మధ్య థేమ్స్ నదిపై నిర్మించబడింది. ఈ బ్రిడ్జి 76 మీటర్లు (250 అడుగులు) వెడల్పు, 240 మీటర్లు (800 అడుగులు) పొడవు ఉంటుంది. ఈ వంతెన థేమ్స్ నదికి 61 మీటర్లు (200 అడుగులు) ఎత్తులో ఉంటుంది. రోడ్డు, నదీ ప్రయాణానికి వీలుగా నిర్మించిన ఈ వంతెన పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటోంది.

# అత్యంత వైభవంగా ఇంద్రకీలాద్రిపై ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో గిరి ప్రదక్షిణ



అమరావతి, సెప్టెంబర్ 29:విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో గిరిప్రదక్షిణ అత్యంత వైభవంగా జరిగాయి. శుక్రవారం పౌర్ణమి సందర్భంగా ఉదయం లోకకళ్యాణార్థం, భక్తజన శ్రేయస్సు కోసం ధర్మప్రచారం నిమిత్తం వేద పండితుల మంత్రోచ్చరణలు, అమ్మవారి నామస్మరణలు, మంగళ వాయిద్యాల నడుమ శ్రీ కామధేను అమ్మవారి ఆలయం (ఘాట్ రోడ్ ఎంట్రన్స్ వద్ద) వద్ద శ్రీ స్వామి, అమ్మవార్లకు ఆలయ వైదిక సిబ్బందిచే శాస్త్రోక్తముగా పూజలు నిర్విహించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ, ట్రస్ట్ బోర్డు సభ్యులు, ఆలయ అధికారులు కొబ్బరి కాయ కొట్టి కార్యక్రమంను ప్రారంభించారు. గిరిప్రదక్షిణ కార్యక్రమం శ్రీ కామధేను అమ్మవారి ఆలయం, కుమ్మరిపాలెం సెంటర్, నాలుగు స్థంబాల సెంటర్, సితార, కబేలా, పాల ఫ్యాక్టరీ, చిట్టి నగర్, కొత్తపేట, నెహ్రు బొమ్మ సెంటర్, బ్రాహ్మణ వీధి, ఘాట్ రోడ్ మీదుగా డప్పులు, బేతాల నృత్యములు తదితర సాంస్కృతిక కార్యక్రమముల నడుమ తిరిగి ఆలయంనకు చేరుకున్నారు. గిరిప్రదక్షిణ మార్గంలో భక్తులు ప్రచారరథంలో కొలువై ఉన్న శ్రీ అమ్మవారు, స్వామి వార్లకు భక్తిశ్రద్ధలతో పూలు, పండ్లు, కొబ్బరికాయలు సమర్పించి, పూజలు చేసి, అమ్మవారిని, స్వామి వారిని ప్రార్థించి, అడుగడుగునా నీరాజనాలు సమర్పించారు.

అమ్మవారి శిఖరం చుట్టూ పౌర్ణమి రోజున నిర్వహించే గిరి ప్రదక్షిణ చేస్తే భక్తుల కోరికలు త్వరగా తీరుతాయని ప్రతీతి. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు చింకా శ్రీనివాస రావు, వైదిక సిబ్బంది, వేద పండితులు, కార్యనిర్వాహక ఇంజినీర్లు కె వి ఎస్ కోటేశ్వర రావు, ఇంజినీరింగ్ సిబ్బంది, అర్చకులు, ఆలయ అధికారులు, భక్తులు విశేషంగా పాల్గొన్నారు. ఈ గిరిప్రదక్షిణ కార్యక్రమంలో ఒక శునకం, కాలభైరవుడు, ఎక్కడి నుంచి వస్తుందో ఎవరికీ తెలియదు కానీ ప్రతి పౌర్ణమి రోజున శ్రీ అమ్మవారి ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షణలో మొదటి నుండి చివరి వరకు అందరితో పాటుగా పాల్గొనడం విశేషం.

# అక్టోబర్ 4న గజ్వేల్లో ముదిరాజుల సింహగర్జన

మెదక్, సెప్టెంబర్ 29:(నేటినిజం ప్రతినిధి):అక్టోబర్ 4న గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో ముదిరాజుల సింహగర్జన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ముదిరాజ్ సంఘం నేతలు తెలిపారు. ఈ సింహగర్జన సభకు సంబంధించి ముదిరాజ్ లు గజ్వేల్ లోని టి వైఆర్ గార్డెన్ లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సింహగర్జన ర్యాలీకి ముదిరాజ్ మండల అధ్యక్షులు, ముదిరాజ్ ఎంపిటిసిలు, సర్పంచ్ లు, గ్రామ శాఖ అధ్యక్షులు, ముదిరాజ్ సంఘ నాయకులు కలిసికట్టుగా హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజ్ లను బీసీడి నుండి బీసీ ఏకి మార్చాలని, ముదిరాజులకు చట్టసభల్లో స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో గజ్వెల్ లో జరిగే ముదిరాజ్ ల సింహగర్జన ర్యాలీని విజయవంతం చెయ్యాలని



ముదిరాజ్ లు తీర్మానించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ముదిరాజ్ యువసేన ఉపాధ్యక్షులు గుంటుకు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పిట్ల ఆంజనేయులు, జగదేవపూర్, ములుగు, వర్గల్, ప్రజ్ఞాపూర్, ముట్రాజ్ పల్లి అధ్యక్షులు రాగులరాజు, జోగిని రవి, శ్రీరామ్ నర్సింలు, నగేష్, కుంటసత్యం, రొట్టెల శ్రీనివాస్, మర్కంటీ పోశయ్య, యూత్ అధ్యక్షులు రిప్పలసామి, హేమసురేష్, జగదేవపూర్ మహిళా అధ్యక్షులు కొన్నె జయమ్మ, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటి కౌన్సిలర్ లు గుంటుకు శిరీష రాజు, మర్కంటి వరలక్ష్మి కనకయ్య, మాథ్ పల్లిసర్పంచ్ బచ్చలిమహిపాల్, ములుగు ఎంపిటిసి హరిబాబు, దర్మారం సర్పంచ్ పిట్టల రాజు, దాతర్ పల్లి ఉపసర్పంచ్ తలారి స్వామి, దుద్దెడ గణేష్, బీసీ నాయకులు రాగుల బలరాం, నర్సింలు, సింగాటం రాజు, బలవంత్, పల్లెబాబు, మండల కమిటి, గ్రామ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

# మహిళల, బాలికల భద్రతకు "భరోసా" పెద్దపీట

**- మహిళలు, పిల్లలు మౌనం వీడి, నిర్భయంగా ముందుకు రండి, వేధింపుల నుండి బయటపడండి**

**- భరోసా 3వ వార్షికోత్సవ కార్యక్రమంలో భరోసా సిబ్బంది సేవలను కొనియాడిన జిల్లా అదనపు ఎస్పీ పి.అశోక్**




సంగారెడ్డి, సెప్టెంబరు 28 (నేటినిజం ప్రతినిధి): సంగారెడ్డి జిల్లాలో భరోసా సెంటర్ ప్రారంభమై నేటితో మూడు వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా గురువారం రోజు జిల్లా భరోసా సెంటర్ సంగారెడ్డి నందు ఏర్పాటు చేసిన వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అదనపు ఎస్పీ పి. అశోక్ హాజరైనారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ మహిళల భద్రత దృష్ట వివిధ జిల్లాలో భరోసా సెంటర్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భరోసా సెంటర్ సిబ్బంది సేవలు మరువలేనివని, వారు భాదిత మహిళలను హక్కున చేర్చుకొని వారికి కొండత అండనిస్తూ, సత్వర న్యాయం చేకూరేలా సేవలందిస్తున్న భరోసా సిబ్బంది సేవలు బేష్ అన్నారు. సమస్యలతో భరోసా సెంటర్ కు వచ్చిన వారికి నిష్వార్థులైన కౌన్సర్ లచే కౌన్సిలింగ్ ఇప్పించి, ఎంతో మంది భాదితులకు బాధ నుండి విముక్తి కలిపించడం జరిగింది. ముఖ్యంగా పోక్సో మరియు అత్యాచార కేసుల్లో భాదిత మహిళలకు అన్ని రకాల సేవలు (మెడికల్, లీగల్, కౌన్సెల్లింగ్ మరియు కాంపెన్సేషన్) అందేలా ఈ భరోసా సెంటర్ చూస్తుంది అన్నారు.

జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్, సిడబ్ల్యుసి, సఖి సెంటర్ తదితర డిపార్ట్మెంట్ అధికారుల సహకారంతో గత మూడు సంవత్సరాల నుండి ఇప్పటివరకు నమోదైన 323 పోక్సో మరియు అత్యాచార కేసుల్లో బాధితులకు రూ:76,00,000/- కాంపెన్సేషన్ ఇప్పించడం జరిగింది. బాధితులకు ఎవరూ లేనప్పుడు, బాధితులు ఇంట్లో ఉంటే తిరిగి అత్యాచానికి గురవుతారన్న సందర్భాలలో సిడబ్ల్యుసి అనుమతితో తాత్కాలికంగా సఖి సెంటర్ లో ఆశ్రయం కల్పించడం జరిగింది. అవసరాన్ని బట్టి జిల్లా స్వధార్ హోమ్ లో చేర్పించడం జరుగుతుంది. అత్యాచార కేసులలో నేరస్తులకు శిక్ష పడేలా చేసినప్పుడే ప్రజలలో పోలీసులపై నమ్మకం పెరుగుతుంది, ఇలాంటి నేరాలు చేయడానికి వెనకడుగు వేస్తారన్నారు. భరోసా సెంటర్ ద్వారా పోక్సో మరియు మహిళల పై అత్యాచార కేసులను నియంత్రించడానికి స్కూల్, కళాశాలలో తరుచూ అవగాహన (జుతీవలవనిబితినీని నీట ఇఫ్త్రతిశ్రీట బవలీబీజశ్రీ జీఎబీబవ) కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. పోక్సో కేసు నమోదు అయినప్పటి నుండి చివరి వరకు బాధితులకు అండగా వుంటూ, నేరస్తులకు శిక్ష పడేలా చేయడమే భరోసా ముఖ్య ఉద్దేశ్యం అన్నారు.

భరోసా సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ బాధితులకు న్యాయం అందించడంలో ఎలాంటి అలసత్వం వహించవద్దని, రాత్రి పగలు అని తేడా లేకుండా ఎల్లవేలా పిల్లల, మహిళల రక్షణకు అందుబాటులో ఉండాలని సూచించారు. బాధితులకు ఎలాంటి అసౌకర్యం కలగనీయకుండా అన్ని డిపార్ట్మెంట్ అధికారులు కోఆర్డినేషన్ తో విధులు నిర్వహించాలని అన్నారు. జిల్లాలో భరోసా సెంటర్ ప్రారంభమైన నాటి నుండి నత్ ఫలితాలను అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న భరోసా సిబ్బందిని, అదనపు ఎస్పీ అభినందించారు. ఈ సమావేశంలో సంగారెడ్డి డి.యస్.పి. రమేష్ కుమారు, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ మహేష్ గౌడ్, సంగారెడ్డి టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నాగరాజు, మహిళ పి.యస్ ఎస్ఐ పూలబాయ్, భరోసా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉద్ధృతంగా కొనసాగుతోన్న కర్ణాటక రాష్ట్ర బంద్

**-సాధారణ జన జీవనానికి తీవ్ర ఆంటకాలు**

**-ఎక్కడికక్కడ స్తంభించిపోయిన రవాణా వ్యవస్థ**

బెంగళూర్ సెప్టెంబర్ 29 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); పొరుగున ఉన్న తమిళనాడుకు కావేరీ జలాలను విడుదల చేయాలన్న కర్ణాటక ప్రభుత్వ ఆదేశాలను వ్యతిరేకిస్తూ రైతు సంఘాలు నేడు రాష్ట్ర బంద్కు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బంద్ ఉద్ధృతంగా కొనసాగుతోంది. ఈ బంద్ కారణంగా సాధారణ జన జీవనానికి తీవ్ర ఆంటకాలు ఏర్పడ్డాయి. బంద్కు మద్దతుగా నగరంలోని హోటళ్లు, విద్యా, వ్యాపార సంస్థలు మూతబడ్డాయి. రవాణా వ్యవస్థ కూడా ఎక్కడికక్కడ స్తంభించిపోయింది. ఈ బంద్ విమాన రాకపోకలపై కూడా తీవ్ర ప్రభావం పడింది. నేడు బెంగళూరులోని కంపేగౌడ అంతర్జాతీయ విమానాశ్రయంలో మొత్తం 44 విమానాలను అధికారులు రద్దు చేశారు. అందులో 22 విమానాలు ల్యాండ్ కావాల్సి ఉండగా.. మరో 22 విమానాలు టేకాఫ్ చేయాల్సి ఉంది. బంద్ కారణంగా అధికారులు విమానాల రద్దుకు సంబంధించిన సమాచారాన్ని ప్రయాణికులకు ముందుగానే అందజేశారు. ఇక కర్ణాటక బంద్ కారణంగా చాలా మంది ప్రయాణికులు తమ టిక్కెట్లను ముందుగానే రద్దు చేసుకున్నట్లు అధికారులు



వెల్లడించారు.మరోవైపు ఈ బంద్కు కర్ణాటక రక్షణ వేదికె, హసిరు సేన, జయ కర్ణాటక సంఘం సహా మొత్తం 1,900 సంఘాలు ఈ బంద్కు మద్దతు తెలిపాయి. ఉదయం 6 గంటల నుంచే ఆయా సంఘాల నేతలు రోడ్లపైకి వచ్చి బంద్ పాటిస్తున్నారు. బెంగళూరు నగరం తోపాటు పలు ప్రధాన ప్రాంతాల్లోనూ బంద్ కొనసాగుతోంది. చిక్కమంగళూ రులో నిరసనకారులు ద్విచక్రవాహ నాల్లో పెట్రోల్ బంకుల్లోకి ప్రవేశించి ఆందోళన చేపట్టారు. ఇక మండ్యలో నిరసరకారులు రోడ్లపైకి వచ్చి కర్ణాటక ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బంద్ నేపథ్యంలో అప్రమత్త మైన పోలీసులు ఎక్కడికక్కడ నిరస నకారులను అడ్డుకుంటున్నారు. వారిని అరెస్ట్ చేసి స్థానిక పోలీసు స్టేషన్లకు తరలిస్తున్నారు. సాయంత్రం 6 గం టల వరకూ ఈ బంద్ కొనసాగనుంది.

# ఆలయాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి-మంత్రి మల్లారెడ్డి



హైదరాబాద్, సెప్టెంబర్ 29: రాష్ట్రంలోని ఆలయాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. గురువారం పోచారం మున్సిపాలిటీ యంనంపేట్లోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్మించే కల్యాణ మండపం నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ పోచారం మున్సిపాలిటీ యంనంపేట్ శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనులు భక్తుల సహకారంతో కొనసాగుతున్నాయన్నారు. కల్యాణ మండప నిర్మాణం కోసం దేవాదాయ శాఖ రూ.50లక్షలు కేటాయించగా, మిగతా మొత్తాన్ని భక్తులు,గ్రామస్తులు సమకూర్చి పనులు నిర్వహిస్తున్నారని అన్నారు.

పేద కుటుంబాలకు అండగా సీఎం కేసీఆర్

పేదింటి ఆడబిడ్డల పెండ్లి కష్టాలను షాదీముభారక్, కల్యాణ లక్ష్మి పథకం ద్వారా సీఎం కేసీఆర్ తీరుస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. ఘట్కేసర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ఘట్కేసర్,పోచారం మున్సిపాలిటీలు,ఘట్కేసర్ మండల గ్రామాలకు చెందిన మొత్తం 63 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రజల కోసం చేపట్టి సీఎం కేసీఆర్ అమలు చేస్తున్నారని అన్నారు. కార్యక్రమలో జడ్పీచైర్మన్ శరత్చంద్రారెడ్డి,ఘట్కేసర్ చైర్పర్సన్ పావనీ జంగయ్య యాదవ్, పోచారం చైర్మన్ బి.కొండల్రెడ్డి, కౌన్సిలర్లు,ఘట్కేసర్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మండల శాఖ అధ్యక్షుడు రమేశ్,తహసీల్దార్ కృష్ణ,ఆలయ ఈఓ భాగ్యలక్ష్మి, ఆలయ కమిటీ చైర్మన్ బి.రాజేశ్గౌడ్,దాతలు సత్తిరెడ్డి,యాదగిరి రెడ్డి, నర్సింహ,బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

శామీర్పేట మండలం ఆలియాబాద్ గ్రామ శ్మశాన వాటిక ప్రహరీ నిర్మాణానికి మంత్రి చామకూర మల్లారెడ్డి రూ.10 లక్షలు నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి మంజూరు చేశారు. ఇందుకుసంబంధించిన పత్రాలను గురువారం మంత్రి బోయినపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో స్థానిక నాయకులకు అందజేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కుమార్, రైతుబంధు మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, వార్డు సభ్యులు, నాయకులు గౌస్పాష, జలాల్పాష, ఇమ్రాన్ పాల్గొన్నారు.

బోడుప్పల్ నగరపరిధిలో శుక్రవారం ఉదయం 9గంటలకు పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడానికి మంత్రి చామకూర మల్లారెడ్డి హాజరవుతున్నట్లు కమిషనర్ వేణుగోపాల్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. అభివృద్ధి పనులను సుమారు రూ.4.28 కోట్లతో ప్రారంభించనున్న నేపథ్యంలో పాలకవర్గం సభ్యులు, స్థానిక నాయకులు విధిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# తుక్కుగూడ పరిశ్రమలతో 30వేల మందికి ఉద్యోగాలు

హైదరాబాద్, సెప్టెంబర్ 29:పేదలకు గూడు కల్పిస్తే.. ప్రతిపక్షాల కడుపు మండుతున్నదని మంత్రి సబితాఇంద్రారెడ్డి అన్నారు. గురువారం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని రావిర్యాల గ్రామంలో రెడ్డి, యాదవ, నాయీబ్రాహ్మణ, విశ్వ బ్రాహ్మణ, ఎస్సీ, గంగపుత్ర, పద్మశాలి, శాలివాహన సంఘాల ఆత్మగౌరవ భవనాలకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పి.కార్తీక్ రెడ్డితో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ దేశంలో ఎక్కడైనా డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తుందా.., కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో తెలంగాణలో అమలవుతున్న పథకాలు ఉన్నాయా అని ప్రశ్నించారు. పది సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పేదలకు ఏం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేస్తానని.., సీఎం కేసీఆర్ సహకారంతో నియోజకవర్గంలో అన్ని కులాలకు రూ.15 కోట్ల వ్యయంతో ఆత్మగౌరవ భవనాలు నిర్మిస్తున్నామని చెప్పారు. పేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తే ప్రతిపక్ష పార్టీల నాయకులు ఎందుకు రాద్ధాంతం చేస్తున్నారని ప్రశ్నించారు. పరిశ్రమలకు సంబంధించిన విలువైన భూమిని ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో తీసుకొని ఆత్మగౌరవ భవనాలు ఏర్పాటు చేయబోతు న్నామన్నారు. మహేశ్వరంలో దళితులకు ఎకరా భూమిలో కమ్యూనిటీ హాల్ నిర్మించి ఇస్తామని చెప్పారు. రావిర్యాలలో ఆసుపత్రితో పాటు ప్లే గ్రౌండ్ ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు.

తుక్కుగూడ వరకు మెట్రోల్ రైల్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ను అడుగగా.. రూ.6,600 కోట్లతో కందుకూరు వరకు మెట్రో రైల్ పొడిగించారని చెప్పారు. తుక్కుగూడలో ఏర్పాటు చేయబోతున్న 52 కంపెనీలలో 30వేల మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మయ్య, కౌన్సిలర్లు సుమన్, రవినాయక్, సురేశ్, కమిషనర్ వెంకట్రావ్, కుల సంఘాల నాయకులు, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వారంటీ, గ్యారంటీ లేని కాంగ్రెస్ మాయ మాటలు నమ్మొద్దు : ప్రభుత్వ విప్ సునీతా మహేందర్ రెడ్డి



యాదాద్రి భువనగిరి, సెప్టెంబర్ 29: ఆలేరును అన్ని రంగాలలో అగ్రగామిలో నిలిపామని, పల్లెల అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ ఎనలేని కృషి చేస్తున్నారని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ సునీతా మహేందర్ రెడ్డి అన్నారు.

శుక్రవారం రాజపేట మండలంలోని పొట్టిమర్రి వాగు వద్ద బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు.

దేశంలో ఎక్కడలేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేసి అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్ కే దక్కిందన్నారు. వారంటీ, గ్యారంటీ లేని కాంగ్రెస్ చెప్పే మాయ మాటలు ప్రజలు నమ్మవద్దన్నారు. సాగుకు మూడు గంటలు చాలన్న ఆ పార్టీకి ఓటేస్తే రాష్ట్రం మళ్లీ అంధకారంలో కూరుకుపోతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేస్తే మళ్లీ గోసపడతామని తెలిపారు. రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే కేసీఆర్ మళ్లీ సీఎం కావాలన్నారు. మూడోసారి ఆలేరు ఎమ్మెల్యేగా ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానని హామీనిచ్చారు. తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో పత్తి రైతు ఆత్మహత్య

నల్గొండ, సెప్టెంబర్ 29:యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం రాగిబావి గ్రామానికి చెందిన రైతు జినుకల ఐలయ్య (48) అప్పుల బాధతో మనస్తాపం చెంది శుక్రవారం తన పత్తి చేనులోకి వెళ్లి పత్తి చేను కోసం తెచ్చిన (మోనో క్రోటో ఫాస్) పురుగుల మందుల తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న బంధువులు ఆయనను మోత్కూరులోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు.

పరిస్థితి విషమంగా ఉండటంతో ప్రైవేట్ వాహనంలో భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స చేస్తుండగా ఐలయ్య మృతిచెందారు. ఐలయ్యకు భార్య పద్మ, ఇద్దరు కొడుకులు, ఒక కూతురు ఉన్నారు. కాగా ఐలయ్య 6ఎకరాల వ్యవసాయ పొలం కౌలుకు తీసుకొని పత్తి సాగు చేస్తున్నారు. అప్పుల బాధకు తట్టుకోలేకనే ఆత్మహత్యకు పాల్పడినట్లు ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు.

# కేటీఆర్ పర్యటనకు ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే దాసరి



కరీంనగర్, సెప్టెంబర్ 29:రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అక్టోబర్ ఒకటో తేదీన పెద్దపల్లి జిల్లా కేంద్రానికి వస్తుండడంతో యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు జరుగుతున్నాయి. పర్యటన ఏర్పాట్లను పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 95.77 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు తెలిపారు. అలాగే 25కోట్ల రూపాయల టియుఎఫ్ఐడిసి నిధుల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, 10 కోట్ల రూపాయల స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ తో నిర్మించనున్న పనులకు శంకుస్థాపనలు, 50 లక్షల రూపాయల పట్టణ ప్రగతి నిధులతో నిర్మించిన, నిర్మించనున్న జంక్షన్ లకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు తెలిపారు.

అలాగే పెద్దపల్లి నుండి జూలపల్లి వరకు ఖాచాపూర్ మీదుగా నిర్మించే రోడ్డు పనులను ప్రారంభించనున్నారు. 12 కోట్ల రూపాయలతో కటికనపల్లి నుండి పెద్దపల్లి వరకు నిర్మించే రోడ్డు పనులను, పెద్దపల్లి, జూలపల్లి వయా తుర్కల మద్దికుంట వరకు నిర్మించే రోడ్డు పనులను, 10.95 కోట్ల రూపాయలతో పెద్దపెల్లి, ఓదెల వయా జగ్గయ్యపల్లి వరకు నిర్మించే రోడ్డు పనులను, 5 కోట్ల రూపాయలతో నిర్మించే రోడ్డు పనులను, 5.52 కోట్ల రూపాయలతో బొంపల్లి నుండి అప్పన్నపేట వరకు నిర్మించే రోడ్డు పనులను కేటీఆర్ ప్రారంభించనున్నట్లు తెలిపారు. అనంతరం జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించే బహిరంగ సభలో ప్రజలనుదేశించి మాట్లాడనున్నారని తెలిపారు. కేటీఆర్ పర్యటన నేపథ్యంలో యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. శుక్రవారం జూనియర్ కళాశాల మైదానంలో జరిగే ఏర్పాట్లను పరిశీలించారు. నియోజకవర్గంలోని ప్రజలు పెద్ద సంఖ్యలో కేటీఆర్ పర్యటనకు తరలిరావాలని పిలుపునిచ్చారు.

# నల్లగొండ జిల్లాలో మంత్రి సత్యవతి సుడిగాలి పర్యటన..

## పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు



నల్గొండ, సెప్టెంబర్ 29:జిల్లా పర్యటనలో భాగంగా గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. కొండ మల్లేపల్లి, దేవరకొండ, దామరచర్ల, అడవి దేవులపల్లి మండలాల్లో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. కొండ మల్లేపల్లి మండలం లో

కేశ్యా తండా గ్రామంలో కేశ్యా తండా నాంపల్లి పీడబ్ల్యూ రోడ్డు వయా కొత్త బావి, హంక్యా తండా వరకు రూ.3 కోట్ల 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న బి.టి.రోడ్డు పనులకు శంకు స్థాపన చేశారు.

తర్వాత పన్ని తండా (గుర్రపు తండా) గ్రామంలో సాగరి పీడబ్ల్యూ రోడ్డు నుంచి పన్ని తండా వరకు రూ.కోటి 50 లక్షల వ్యయంతో నిర్మించనున్న బి.టి.రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ అర్.వి.కర్ణన్, ఎస్.పి.అపూర్వ రావు, దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్, ట్రై కార్ చైర్మన్ రాం చంద్ర నాయక్, అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్,అర్.డి. ఓ శ్రీ రాములు, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రాజ్ కుమార్, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కృష్ణవేణి పాల్గొన్నారు.

# నవీన ప్రపంచ నిర్మాణంలో భారత్ పాత్ర గొప్పది

## -డాక్టర్ వినయ్ పి.సహస్రబుద్ధి

హైదరాబాద్, సెప్టెంబర్ 29:ప్రతి ఒక్క రంగంలో వేగంగా పరిణామం చెందుతున్న సరికొత్త ప్రపంచ నిర్మాణంలో భారత్ ప్రతిభావంతమైన పాత్రను పోషించేందుకు సిద్ధంగా ఉన్నదని ఇండియన్ కౌన్సిల్ ఫర్ కల్చరల్ రిలేషన్స్ (ఐసీసీఆర్) అధ్యక్షుడు డాక్టర్ వినయ్ పి. సహస్రబుద్ధి అన్నారు. తార్నాకలోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ (ఎన్ఐఎన్) ఆడిటోరియంలో 'వాయిస్ ఆఫ్ హైదరాబాద్ అకడమిషియన్స్'పై ఒక రోజు సదస్సును బుధవారం నిర్వహించారు. అసోసియేషన్ ఫర్ ప్రమోటింగ్ ఇండిక్ రీసెర్చ్ ఎడ్యుకేషన్ సహకారంతో అఖిల భారతీయ రాష్ట్రీయ శైక్షిక్ మహాసంఘ్ (ఏబీఆర్ఎస్ఎం) ఈ సదస్సును నిర్వహించింది. ఈ సదస్సులో డాక్టర్ వినయ్ సహస్రబుద్ధి కీలకోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొత్త ప్రపంచ పరిణామక్రమానికి నాయకత్వం వహించి, భారత్ విశ్వగురువుగా ఆవిర్భవించే తరుణం ఆసన్నమైందని అన్నారు.

ప్రపంచవ్యాప్తంగా సంభవిస్తున్న సామాజిక, రాజకీయ, ఆర్థిక పరిణామాలను చక్కగా అధ్యయనం చేసి, దేశ ప్రయోజనాలకు సముచితంగా ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రముఖ పారిశ్రామికవేత్త రామ్మోహన్‌రావు మాట్లాడుతూ.. దేశానికి ఉపయోగపడే విధానపరమైన సవ్యదిశలను రూపొందించడంలో ఇలాంటి సమావేశాలు లాభం చేకూరుస్తాయని అన్నారు. తద్వారా ప్రపంచ వేదికపై భారత్ ఎంతో మెరుగైన నిర్మాణాత్మకమైన భూమిక పోషిస్తుందని విశ్వాసం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ వీసీ ప్రొఫెసర్ ఆచార్య బీజే రావు, ఇఫ్లూ వీసీ ప్రొఫెసర్ ఇ. సురేశ్‌కుమార్, ఎన్ఐఎన్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.హేమలత, ఏబీఆర్ఎస్ఎం ఆలిండియా జాయింట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గుంతా లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# జరగబోయేది కురుక్షేత్రమే.. ప్రజలందరూ తనకు అండగా ఉండాలని జగన్ పిలుపు..



అమరావతి, సెప్టెంబర్ 29: కురుక్షేత్రం యుద్ధం జరగబోతుందని సీఎం జగన్ అన్నారు. ఐదో విడత వైఎస్సార్ వాహనమిత్ర నిధులను విజయవాడలో జరిగిన ఒక కార్యక్రమంలో సీఎం జగన్ విడుదల చేశారు. 2,75,931 మందికి పది వేల చొప్పున 275.93 కోట్లను బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాలో వేశారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ, పాదయాత్ర సందర్భంగా వాహన డ్రైవర్ల కష్టాలు తెలుసుకొని వాహన మిత్ర పథకాన్ని అమలు చేస్తున్నట్టుగా చెప్పారు. బతుకుబండి లాగడానికి ఇబ్బందిపడే ఆటో, ట్యాక్సీ డ్రైవర్లకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఆటో, ట్యాక్సీ డ్రైవర్లకు ప్రతీ ఏటా వాహనమిత్ర ద్వారా ఏడాదికి పదివేలు అందచేస్తున్నట్టు చెప్పారు. 2,75,931 మందికి 275.93 కోట్లు బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తున్నామన్నారు. ఆటో, ట్యాక్సీలను నడుపుతున్న కుటుంబాలకు ఈ ఆర్థిక సాయం చేదోడు వాదోడుగా ఈ పథకం దోహదం చేస్తుందన్నారు. మీ వాహనాలకు సంబంధించి ఇన్స్యూరెన్స్, వాహనాల పిట్ నెస్ సర్టిఫికేట్ ఉండేలా చూసుకోవాలని సీఎం డ్రైవర్లకు సూచించారు. వాహనాల్లో ప్రయాణికులు ఉన్నారని మర్చిపోవద్దన్నారు.

తమ ప్రభుత్వం అందరి ప్రభుత్వంగా సీఎం జగన్ పేర్కొన్నారు. ఇళ్లు లేని వారికి ఇళ్ల స్థలాలిచ్చి నిర్మాణం చేపడుతున్నట్టుగా చెప్పారు. ఇళ్ల వద్దకే బర్త్, క్యాస్ట్ సర్టిఫికేట్ మీ ఇంటి వద్దకే వచ్చి జల్లెడ పడుతున్నారన్నారు. మన ఊళ్లలోనే ఇంగ్లీషు మీడియం చదువులు చెప్పిస్తున్నట్టుగా సీఎం గుర్తు చేశారు. మీ వార్డు, గ్రామాలలో లంచాలు లేని వాలంటీర్ వ్యవస్థ తీసుకొచ్చామన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా సేవలన్నీ మీ ఇంటి ముందుకే తెచ్చామని తెలిపారు. గ్రామ, వార్డు స్థాయిల్లో మహిళ పోలీస్ ఏర్పాటు చేశామన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ఇంటింటికి తిరుగుతూ వైద్య పరీక్షలు చేయిస్తున్న విషయాన్ని సీఎం గుర్తు చేశారు. ఎవరో ఉద్యమాలు చేస్తే అమలు చేయలేదన్నారు. తన పాదయాత్రలో సమస్యలు గుర్తించి అమలు చేస్తున్నానని ఆయన వివరించారు.

ఇక ఎన్నికలపై జగన్ మాట్లాడుతూ, "నిరుపేదల కోసం నిలబడిన మన ప్రభుత్వం ఒక వైపు ఉంటే.. నిరుపేదలను వచ్చించిన వారు మరొక పక్క ఉన్నారు. సామాజిక అన్యాయాలు చేసే ప్రత్యర్థులతో యుద్ధం జరగబోతుంది. మ్యానిఫెస్టో లో ఉన్న అన్ని హామిలను అమలు చేశాం. మ్యానిఫెస్టోలో 99 శాతం అమలు చేశాం. మ్యానిఫెస్టోను చెత్తబుట్టలో వేసేసి అందులో పది శాతం కూడా అమలు చేయని వారితో యుద్ధం జరగబోతుంది. ఎస్సీ కులాల్లో ఎవరైనా పుడతారా అనే అహంకారానికి.. బీసీల పట్ల అనుచితంగా మాట్లాడుతూ కండకావరం పదర్శించిన వారితో యుద్ధం జరగబోతుంది. పేదలకు ఇంగ్లీష్ మీడియం ఉండకూడదన్న పెత్తందారులతో యుద్ధం జరగబోతుంది. 2 లక్షల 35 వేల కోట్లు లంచాలకు అవకాశం లేకుండా లబ్ధిదారులకు అందచేశాం. మీ బిడ్డ పరిపాలన వాయిస్ ఆఫ్ ది వాయిస్‌లెస్. కష్టాలను చెప్పుకోలేని వారి గొంతుకై నిలబడిన ప్రభుత్వం. పేదలు బాగుంటేనే.. రాష్ట్రం బాగుంటుందన్న ఉద్దేశ్యంతో వారి సమస్యలకు పరిష్కారంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. " అని సీఎం తెలిపారు.

# దిశ ప్రొటెక్షన్ ఆధ్వర్యంలో బాలికను తల్లిదండ్రులకు అప్పగింత



ఖమ్మం, సెప్టెంబర్ 29: (నేటినిజం ప్రతినిధి): ఖమ్మంజిల్లా దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఐదు సంవత్సరాల బాలిక రేష్మ శుక్రవారం ప్రభుత్వ హాస్పిటల్ లో బాలిక తల్లిదండ్రులు రఫీ-వహిదాల కుమారుడికి చికిత్స నిమిత్తం సత్తుపల్లి నివాసులైన వారు ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో అడ్మిట్ చేశారు.

తల్లిదండ్రులు కుమారుడి ఆరోగ్య పరిస్థితులపై వైద్యులను అడిగి తెలుసుకునే ప్రయత్నంలో తమ కుమార్తె ఆడుకుంటూ దారి తెలియక తప్పిపోవడంతో ప్రభుత్వ వైద్య కళాశాల ముందు జడ్పీ కార్యాలయం వైపు నడుచుకుంటూ వెళ్లినట్టు సమాచారం తెలుసుకొని ఈ విషయం దిశ వెల్ఫేర్ ప్రొటెక్షన్ ఛైర్మెన్ కావేటి రేవతికి తెలిసిన వెంటనే స్పందించి చైల్డ్ వెల్ఫేర్ ఖమ్మం అధికారులకు తెలియజేసి వారి సహకారంతో ట్రాపింగ్ కార్యక్రమంలో ఉండగా ఈ లోపే సౌత్ ఇండియా షాపింగ్ మాల్ సిబ్బంది గుర్తు తెలియని పాప ఇక్కడ ఉందంటూ...వారు ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ కి సమాచారం ఇవ్వగా ఎస్ఐ వెంకటేష్, బ్లూ కోర్ట్ కానిస్టేబుల్ ఎం. రామకృష్ణ సహాయంతో దిశ ప్రెసిడెంట్ రేవతి, చైల్డ్ వెల్ఫేర్ శ్రీనివాసరావు, సంధ్య,లు ఆ పాపని వారి తల్లిదండ్రులకు అప్పగించి దిశ ప్రొటెక్షన్ ప్రెసిడెంట్ కావేటి రేవతి మాట్లాడుతూ...చిన్న పిల్లలను కొత్త ప్రాంతాలకు తీసుకెళ్లినప్పుడు తల్లిదండ్రులు కనీస జాగ్రత్తలు పాటించాలన్నారు.

# అధికార పార్టీ పథకాల దుర్వినియోగంపై కాంగ్రెస్ పార్టీ నిరసన

- తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి పది సంవత్సరాలు కావస్తున్న నిరుద్యోగులు బతుకులు మారలేదు
- ఎంపీడీవో కార్యాలయంఎదుట కాంగ్రెస్ నాయకులుధర్నా



ఖమ్మం, సెప్టెంబర్ 29: (నేటినిజం ప్రతినిధి): కొనిజర్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అధికార పార్టీ పథకాల దుర్వినియోగంపై ఎంపీడీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు పెద్దమునగాల గ్రామ సర్పంచ్ పరికపల్లి శ్రీనివాస్ మాటాడుతూ...ఈ బీఆర్ఎస్ ప్రభు త్వం దళితులను బీసీలను నిరుద్యో గుల్ని ముస్లిం మైనార్టీలను మోసం చేస్తుందని తొమ్మిది ఏళ్ళు గడిచిన ఇంతవరకు పేదవాడి ఇంటికల నెరవేర్చలేదని దళితబంధు పేరుతో బీసీబందు పేరుతో మైనార్టీ బంద్ పేరుతో వారి నాయకులు మాత్రమే పథకాలు తీసుకుంటున్నారని పథకాల సెలక్షన్ అధికారుల నుంచి జరగడం లేదని అధికార పార్టీ నాయకులే చేస్తున్నారని నిరుపేద దళితులకు, మైనార్టీల కు, బీసీలకు అన్యాయం చేస్తున్నారని ఈ ముఖ్యమంత్రి దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని చెప్పాడు, దళితులకు మూడు ఎకరాల భూమి అన్నాడు. దళితబంధు కూడా నిరుపేద దళితులకు అందకుండా ఏ ఒక్క మాట నిలబెట్టుకోడని మాటల ముఖ్యమంత్రి తప్ప చేతల ముఖ్యమంత్రి కాదని రేపు రాబోయే ఎన్నికల్లో ఏ మొహం పెట్టుకొని ఓట్లు అడుగుతారని బిఆర్ఎస్ నాయకులను ఘాటుగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొణిజర్ల సర్పంచ్ సూరంపల్లి రామారావు, తుమ్మలపల్లి సర్పంచ్ రేణుక, గడల నరేంద్ర నాయుడు, వత్సవాయి గోవిందరావు, సొసైటీ వైస్ చైర్మన్ రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విపక్ష ఇండియా కూటమిలో కొనసాగుతాం : అరవింద్ కేజ్రీవాల్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 29:విపక్ష ఇండియా కూటమి నుంచి తాము వైదొలిగేది లేదని విపక్ష కూటమిలో కొనసాగుతామని, సంకీర్ణ ధర్మానికి కట్టుబడి ఉంటామని ఢిల్లీ సీఎం, ఆప్ జాతీయ సమన్వయకర్త అరవింద్ కేజ్రీవాల్ స్పష్టం చేశారు. పంజాబ్‌లో ఆప్, కాంగ్రెస్ మధ్య విభేదాలు తలెత్తడంతో ఇండియా విపక్ష కూటమిలో సమస్యలు ఎదురవుతాయనే వార్తల నేపథ్యంలో కేజ్రీవాల్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

2015 డ్రగ్స్ కేసులో కాంగ్రెస్ ఎమ్మెల్యే సుఖ్‌పాల్ సింగ్ ఖైరా అరెస్ట్‌తో పంజాబ్‌లో పాలక ఆప్, కాంగ్రెస్‌ల మధ్య డైలాగ్ వార్ ముదిరింది. విపక్ష కూటమిలో భాగస్వామ్య పార్టీల మధ్య వైరం కూటమిలో కుంపట్లు రాజేస్తుందని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. అయితే ఈ ఆరోపణలను ఆప్ తోసిపుచ్చుతూ రాజకీయ కక్షతో కాంగ్రెస్ ఎమ్మెల్యేను అరెస్ట్ చేయలేదని, చట్ట నిబంధనలకు అనుగుణంగానే ఆయనను అరెస్ట్ చేశారని పేర్కొంది.

ఇక విపక్ష ఇండియా కూటమిలో కొనసాగుతామని ప్రకటించిన కేజ్రీవాల్ త్వరలో సీట్ల సర్దుబాటు ఫార్ములా ఖరారవుతుందని అన్నారు. దేశ ప్రజలందరూ తామే ప్రధాని అనుకునే కార్యాచరణతో తాము ముందుకెళతామని, తాము ప్రజలను సాధికారికంగా తయారుచేస్తామని, ఓ వ్యక్తి సాధికారత తమకు అవసరం లేదని కేజ్రీవాల్ స్పష్టం చేశారు.

# నియోకవర్గ అభివృద్ధి నిధుల కోసం హైకోర్టు మెట్లెక్కిన ఎమ్మెల్యే సీతక్క

ములుగు , సెప్టెంబర్ 29: (నేటినిజం ప్రతినిధి): నిధుల విడుదలకు సంబంధించి కోర్టుకెక్కారు కాంగ్రెస్ నేత, ములుగు ఎమ్మెల్యే సీతక్క. తన నియోజకవర్గానికి సీడీఎఫ్ నిధులు విడుదల చేయడం లేదంటూ ఆమె హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. నిధుల మంజూరు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వివక్ష చూపుతోందని.. కాంగ్రెస్ ఎమ్మెల్యేగా వున్నందునే తన నియోజకవర్గానికి నిధులు ఇవ్వడం లేదని సీతక్క పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ నిధుల మంజూరులో జిల్లాకు చెందిన మంత్రి జోక్యం చేసుకోవడం చట్ట విరుద్ధమని ఆమె దుయ్యబట్టారు. జిల్లా మంత్రి ఆమోదంతోనే నిధులు మంజూరు చేయాలన్న జీవోను కొట్టివేయాలని సీతక్క ధర్మాసనాన్ని కోరారు. దీనిపై స్పందించిన హైకోర్టు ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ తదుపరి విచారణను అక్టోబర్ 9కి వాయిదా వేసింది హైకోర్ట్.

# రాష్ట్రంలో ప్రతిపక్షాలకు చోటు లేదు : మంత్రి కొప్పుల



జగిత్యాల , సెప్టెంబర్ 29:గతంలో ఎన్నడూ జరుగనంత అభివృద్ధి నేడు తెలంగాణలో జరుగుతున్నదని, రాష్ట్రంలో ప్రతిపక్షాలకు చోటు లేదని సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. శుక్రవారం ధర్మపురి నియోజకవర్గం పెగడపల్లి మండలం దోమలకుంట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బండారి సతీష్, మొదటి వార్డు మెంబర్ నాగుల కుమార్, పుప్పాల సురేష్, దేశెట్టి మల్లారెడ్డి ఎల్లెంకి శ్రీనివాస్, పార్టీ కార్యకర్తలు శుక్రవారం కరీంనగర్ క్యాంపు కార్యాలయంలో మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సీఎం కేసీఆర్ రాష్ట్రంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే గ్యారంటీ పథకాలు అమలు చేస్తున్నామని చెబుతున్నారు. అయితే వారు అధికారంలో వస్తారనే గ్యారంటీ లేదన్నారు. సాగుకు మూడు గంటల కరెంట్ చాలన్న పార్టీ అవసరమా అనే విషయాన్ని ప్రజలు ఆలోచన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

